మొదటి పేజి తరువాయి

# సత్యసాయి జిల్లా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

అమరావతి : శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో జరిగిన ఘోర ప్రమాదంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిలెటిన్ స్టిక్స్, గ్యాస్ సిలిండర్లు పేలిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం మనసుని కలచివేసిందని అన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగన్... గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని, పేలుడు ధాటికి ఇళ్లు కూడా ధ్వంసమవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పేలుడు పదార్థాల నిల్వపై ప్రభుత్వం కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, నిబంధనలు అతిక్రమించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడి, తగిన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ శ్రేణులకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# 24ఏళ్లలో మోదీపై ఒక్క అవినీతి మచ్చ లేదు
# టీఎంసీ దోచుకున్న ప్రతి పైసా తిరిగి వసూలు చేస్తాం

24 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆయనపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉత్తర బంగాల్ లోని జల్పాయ్ గుడి జిల్లా రాజ్ గంజ్ లోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికారం నుంచి వైదొలగడం ఖాయం. ఆ ప్రక్రియను ప్రారంభించే బాధ్యత ఇక్కడ నుంచే ప్రారంభమవుతుంది. ప్రధాని మోదీ గుజరాత్‌లో 12 ఏళ్లు పాలించారు. కేంద్రంలో మరో 12 ఏళ్లుగా నాయకత్వం వహిస్తున్నారు. అయినా సరే ఒక్క రూపాయి అవినీతి ఆరోపణ కూడా ఎదుర్కోలేదు. బంగాల్ లో బీజేపీని అధికారంలోకి తీసుకురండి. టీఎంసీ నాయకులు ప్రజల నుంచి దొంగలించిన ప్రతి పైసాను, వడ్డీతో సహా మేం తిరిగి రాబడతాం" అని అమిత్ షా తెలిపారు.

# నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తున్నాం

రాజకీయ లబ్ధి కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేమంతా అనుకూలం. కానీ వారు దాన్ని తీసుకువచ్చిన విధానం పట్ల మాకు అభ్యంతరాలున్నాయి. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడానికే ప్రభుత్వం ఇలా చేస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మద్దతు ఇవ్వాలని మేమంతా నిర్ణయించాం. 2010 నుంచి 2023 వరకు రాజ్యాంగ సవరణకు అంగీకరించాం. పాత సవరణలనే అమలు చేయాలని కోరుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) విషయంలో వారు(ప్రభుత్వం) కొన్ని గిమ్మిక్కులు చేస్తోంది. పార్టీలన్నీ ఏకతాటిపై నిలిచి పార్లమెంటులో ఐక్యంగా పోరాడాలి. మేం ఈ బిల్లును వ్యతిరేకిస్తాం, కానీ మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. ఈ బిల్లులో వారు పొందుపరిచిన విధానం చూస్తే కనీసం జనాభా లెక్కల ప్రక్రియను కూడా పూర్తి చేయకుండానే డీలిమిటేషన్ అంశాన్ని చేర్చారు. రాజ్యాంగ అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వ్యవస్థ తన గుప్పిట్లోకి తీసుకుంటోంది. ప్రధానంగా వ్యవస్థలు, పార్లమెంటు చేతుల్లో ఉండాల్సిన అధికారాన్ని ఎప్పుడైనా డీలిమిటేషన్ మార్చుకునే వీలుగా వారు తమ చేతుల్లోకి తీసుకున్నారు. అసోం, జమ్మూకశ్మీర్‌లో వారు ఇప్పటికే మమ్మల్ని మోసం చేశారు."

# మాకు రూ.25 లక్షల కోట్లు చెల్లించండి..
# అమెరికాతో చర్చలకు ముందు ఇరాన్ డిమాండ్..

మౌలిక వసతులు ధ్వంసం అవడమే కాకుండా, చమురు, వాణిజ్య రంగాల్లో మూసివేత వల్ల నష్టాలు భారీగా ఉన్నాయని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నష్టాల అంచనా ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు తమ నష్టాలను భర్తీ చేసుకునేందుకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే నౌకలపై పన్ను విధించడం వంటి చర్యలను కూడా ఇరాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం . కాగా, యుద్ధ సమయంలో ఐదు అరబ్ దేశాలు తమ భూ భాగాన్ని ఉపయోగించేందుకు అమెరికా-ఇజ్రాయెల్ దళాలకు అనుమతి ఇచ్చాయని, ఆ దేశాలు కూడా తమకు పరిహారం చెల్లించాలని ఇరాన్ ఇప్పటికే కోరింది.

# హైదరాబాద్ సహా పలు జిల్లాలకు
# వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక

నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ అసత్య ప్రచారం:
# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు

### 'హైబ్రిడ్ సిస్టమ్' ఒక వింత ప్రయోగం

సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలి.' అని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన ప్రక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# అదే జరిగితే కేసీఆర్ ముందుండి
# ఉద్యమాన్ని నడిపిస్తారు: బీజేపీకి కేటీఆర్ హెచ్చరిక

బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు. కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు. బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ అనుకూలమేనని, కానీ డీలిమిటేషన్ బిల్లులో మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు
# కేసీఆర్ సంపూర్ణ మద్దతు



రాజీపడే ప్రసక్తి లేదని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తీర్మానం చేశామని గుర్తు చేశారు. ఈ బిల్లుకు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు పలుకుతారని తెలిపారు. అదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా బిల్లు ఉంటే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం సీట్లు ఉన్నాయని గుర్తు చేశారు. పునర్విభజన తర్వాత ఈ శాతం ఏమాత్రం తగ్గకూడదని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ తెలిపారు. అంతవరకు మనం తొందరపడకూడదని పార్టీ నాయకులకు సూచించారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభ, ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

మొదటి పేజి తరువాయి

తమ ప్రాంతానికి రావడంతో చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఆయనను ముంచెత్తారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'ప్రత్యర్థులు బెదిరించినా భయపడకుండా తొడగొట్టి ఎన్నికల బరిలో నిలబడిన అంజిరెడ్డి తాత.. ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య.. రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మీ అందరి త్యాగాల వల్లే 94 శాతం సీట్లతో ఈ రోజు మేమంతా ఇక్కడ కూర్చున్నాం. ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలుంటాయని పాదయాత్రలో చెప్పా.. అదే ఇప్పుడు చేస్తున్నాం. మేం వారి మాదిరిగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదు'.. 'అభంశుభం తెలియని అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. దోషులపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నాం. మూడు రోజుల క్రితం దేవాలయానికి అడ్డుగా ఉన్న కారు తీయమని చెప్పినందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషులు భక్తులపై దాడిచేశారు. భక్తులపై దాడిచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అటువంటి దుశ్చర్యకు పాల్పడేవారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితాన్ని చంద్రగిరి నుంచే ప్రారంభించారు' అని అన్నారు. లోకేశ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'యువగళం పాదయాత్రలో చంద్రగిరి నాకు టర్నింగ్ పాయింట్. ఈ రోజు ఇక్కడే నా రాజకీయ పదోన్నతికి సంబంధించిన శుభవార్త విన్నాను. అందుకే చంద్రగిరి మాకు అచ్చివచ్చిన నియోజకవర్గం. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున సీఎం చంద్రబాబు పక్కన సామాన్య కార్యకర్తలు కూర్చున్నారు. కార్యకర్తల కోసం సుమారు రూ.150 కోట్ల బీమా సొమ్ము వెచ్చించాం. గత ప్రభుత్వంలో కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చాలా వరకు క్లియర్ చేశాం. మిగిలినవి కూడా త్వరలో విడుదల చేస్తాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. కోటిమంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం'.. 'ఇంత పెద్ద కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం. నమ్మిన సిద్ధాంతం కోసం కేడర్ కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. అధునాతన టెక్నాలజీతో ప్రతి కార్యకర్త చేసే పనిని ట్రాక్ చేస్తున్నాం. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను 'మై టీడీపీ యాప్' ద్వారా గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తాం. చంద్రగిరి చెవిలో పువ్వుగా పేరొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగనే నమ్మడం లేదు. ఆయన చేతివాటం జగన్‌కు అర్థమైంది. మద్యంలో 600 కోట్లు కొట్టేశాడు. దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్నాడు. అటువంటి అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు విముక్తి లభించింది. ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో పనుల కోసం మా వెంట పడుతుంటారు. గత 22 నెలల్లో నియోజకవర్గంలో రూ.900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. చిన్నచిన్న సమస్యలను పక్కనపెట్టి టీడీపీ, జనసేన, బీజేపీ కేడర్ కలిసికట్టుగా ప్రత్యర్థులపై పోరాడాలి' అని అన్నారు.

# నాపై నమ్మకంతో మరోసారి పదవి అప్పగించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

మొదటి పేజి తరువాయి



అమరావతి : తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు మరోసారి నియమితుడయ్యారు. తనపై నమ్మకంతో రెండోసారి ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన అమరావతి నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఒక బీసీ బిడ్డగా తనకు ఈ స్థాయిలో గుర్తింపు లభించడం చంద్రబాబు దూరదృష్టికి, బీసీల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా, సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే యువతను ప్రోత్సహిస్తామని తెలిపారు. భవిష్యత్ తరాలకు టీడీపీని ఒక తిరుగులేని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతామని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టడం టీడీపీ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని పల్లా అభివర్ణించారు. తన పనితీరుతో క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని, యువతరాన్ని ఏకతాటిపైకి తెచ్చిన లోకేశ్... రాబోయే రోజుల్లో పార్టీని మరిన్ని విజయాల వైపు నడిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయన నియామకం పార్టీ నవశకానికి వారధిగా నిలుస్తుందన్నారు. టీడీపీలో కార్యకర్తే అధినేత అని ఈ నియామకాలతో మరోసారి రుజువైందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. సామాన్య మండల స్థాయి అధ్యక్షులకు సైతం అత్యున్నత కమిటీ అయిన పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించడం అభినందనీయమన్నారు. జాతీయ, రాష్ట్ర కమిటీల్లో కొత్తగా నియమితులైన నాయకులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వారి నియామకం వారి శ్రమకు, నిబద్ధతకు దక్కిన గుర్తింపు అని కొనియాడారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, పార్టీని అన్ని స్థాయిల్లో మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది: చంద్రబాబుకు షర్మిల బహిరంగ లేఖ

మొదటి పేజి తరువాయి

కాకుండా, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా నష్టపోతుందని షర్మిల హెచ్చరించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా ఏపీకి అన్యాయం చేసే ఈ డీలిమిటేషన్ ప్రక్రియను ముఖ్యమంత్రిగా చంద్రబాబు బహిరంగంగా, నిస్సంకోచంగా వ్యతిరేకించాలని ఆమె కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పార్టీలకతీతంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది లోక్‌సభ సభ్యులు, 11 మంది రాజ్యసభ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావాలని సూచించారు. పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసేలా అందరినీ ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల కోరారు. డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపాలని సూచించారు.ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని, భావితరాల భవితను కాపాడే రాజ్యాంగ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. కేంద్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, రాష్ట్ర హక్కుల కోసం గట్టిగా నిలబడాలని ఈ లేఖ ద్వారా ఆమె విజ్ఞప్తి చేశారు.




# డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడి

అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం : నిర్మలా సీతారామన్- ఖర్గే నివాసంలో కాంగ్రెస్ కీలక సమావేశం



ఢిల్లీ : మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కోసం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రవర్గాలు తెలిపాయి. లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్రవర్గాలు పేర్కొన్నాయి. 2011 జనాభా లెక్కలు ఇక్కడ నిర్ణయాత్మక అంశం కావని తెలిపాయి. అంటే దామాషా పరంగా చూస్తే ఎటువంటి మార్పూ ఉండదని, ప్రాతినిధ్యం తగ్గుతుందేమోనన్న దక్షిణాది ఆందోళనలను ఈ విధానం నివారిస్తుందని వివరించాయి. దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి నష్టమూ వాటిల్లదని, ప్రతీ రాష్ట్రానికి కేటాయించిన సీట్ల సంఖ్య కూడా 50 శాతం పెరుగుతుందని స్పష్టం చేశాయి.

### అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం : నిర్మలా సీతారామన్

మరోవైపు నియోజకవర్గాల పునర్విభజనను ప్రతిపక్ష కూటమి వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. డీలిమిటేషన్ కమిషన్ ప్రతి రాజకీయ పార్టీని సంప్రదిస్తుందని స్పష్టం చేశారు. బంగాల్ లోని పూర్బ బర్ధమాన్‌లో పర్యటించిన ఆమె, ఈ మేరకు ప్రముఖ వార్త సంస్థ ఏఎన్ఐతో మాట్లాడారు. డీలిమిటేషన్ విభజిస్తుందన్న బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నిర్మలా సీతారామన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆమె మహిళలకు రిజర్వేషన్లను ఆపి, బంగాల్ ప్రజల మనసుల్లో భయాన్ని నింపడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "లోక్‌సభలో సీట్లను 850కి పెంపు అనేది ఒక గరిష్ట పరిమితి. ప్రతి రాష్ట్రానికి ఒక డీలిమిటేషన్ కమిటీ ఉంటుంది. అది అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం తీసుకుంటుంది. మరి భయం ఎందుకు? మీకు ఎస్ ఐఆర్ అంటే భయమా? ఎన్నికల సంఘం, పార్లమెంట్ ఆమోదించిన ప్రతి చట్టం గురించి మీకు భయం. కానీ ఇక్కడ మీరేమీ చేయరు" అని నిర్మలా సీతారామన్ అన్నారు.

### ఖర్గే నివాసంలో కాంగ్రెస్ కీలక సమావేశం

ఇదిలా ఉండగా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ల చట్టానికి సంబంధించిన వ్యూహాన్ని చర్చించేందుకు కాంగ్రెస్ కీలక సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంట్ లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీకి అగ్రనేతలు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మహిళా రిజర్వేషన్ల అంశంతో పాటు నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కూడా చర్చించారు. కాగా, మహిళా రిజర్వేషన్ల చట్టం, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం మంగళవారం ఎంపీలకు పంపిణీ చేసింది.

### డీలిమిటేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలి : చిదంబరం

డీలిమిటేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం డిమాండ్ చేశారు. తమిళనాడు కోయంబత్తూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనను ఒక భ్రమగా అభివర్ణించారు. మహిళా రిజర్వేషన్లు, లోక్‌సభ సీట్లను 850కి పెంచే రాజ్యాంగ సవరణను ఆమోదించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల సమయాన్ని ఆయన వ్యతిరేకించారు. తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పలువురు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్‌కు హాజరు కాలేకపోవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లు ఉన్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి అమలు చేయాలనే ఉద్దేశంతో, లోక్‌సభ సీట్ల సంఖ్యను 850కి పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందులో 815 సీట్లు రాష్ట్రాలకు, మిగిలిన 35 సీట్లు కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయించనున్నట్లు సమాచారం. ఏప్రిల్ 16 నుంచి జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. లోక్‌సభ సీట్ల సంఖ్యలో 50 శాతం పెరుగుదల ఉండనున్నప్పటికీ, ఈ పెరుగుదల ప్రతి రాష్ట్రానికి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉండదని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# హైడ్రాకు హైకోర్టు బ్రేకు

ప్రజాస్వామ్య వ్యవస్థ పరిధిలో ఏర్పాటయ్యే కొన్ని సంస్థలు ప్రజాకంటకంగా తయారైతే ఎలా? అక్రమాలను అడ్డుకునేందుకు తగిలించిన కోరలతో అవి అమాయకులను కాటేస్తే ఎలా? చెరువులు, కుంటలు, తదితర జలవనరుల్లోకి చొచ్చుకుపోయిన జనావాసాల సమస్య పరిష్కారానికి ఏర్పాటైన హైడ్రా పనితీరును గమనించిన ఎవరికైనా ఈ తరహా సందేహాలు ముప్పిరిగొనడం సహజమే. అసలు చట్టం, న్యాయం అమలయ్యే దేశంలో ఇలాంటివి ఎలా జరుగుతున్నాయి? ఎందుకు జరుగుతున్నాయి? అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా దాడులు చేయడం, ఇండ్లల్లో చిన్నపిల్లలు కనీసం పుస్తకాలు సర్దుకునే అవకాశం కూడా లేకుండా కూల్చివేతలు చేపట్టడం, ఉన్నపళంగా బస్తీవాసులను రోడ్డున పడేయటం వంటి చర్యలు అమానుషం కాకపోతే మరేమిటి? కోర్టుల నుంచి ఉపశమనం పొందే వీల్లేకుండా వారాంతాల్లో కూల్చివేతలు చేపట్టడం కుటిలబుద్ధిని సూచిస్తుందని చెప్పాలి. ఈ నిరంకుశ, కర్కశ బుల్డోజర్ ఆగడాలకు హైకోర్టు సోమవారం ఇచ్చిన ఆదేశాలతో బ్రేకులు వేయడం ముదావహం. ఆగమేఘాల మీద జరిపే కూల్చివేతలకు చెక్ పెట్టింది. న్యాయవివాదంలో ఉన్న భూముల్లో సైతం రాత్రికి రాత్రే బోర్డులు పాతే మాఫియా ఎత్తుగడలు హైడ్రా అత్యుత్సాహానికి పరాకాష్టగా భావించాలి. సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? అని హైకోర్టు నిలదీయడం గమనార్హం. సూరారం భూముల్లో పాతిన బోర్డులు తొలగించాలని ఆదేశించడం హైడ్రాకు, ప్రభుత్వానికి చెంపపెట్టు. ఒక అక్రమ నిర్మాణం వెలిసిందంటే అది అధికార యంత్రాంగం అలసత్వం వల్ల ఏర్పడిందే అయి ఉండాలనేది సాధారణ తర్కం. అది పూర్తయ్యే వరకు నిద్రపోయి ఇప్పుడు హఠాత్తుగా అక్రమమని కూల్చివేతకు ఎలా తెగబడతారని ఉన్నత న్యాయస్థానం మండిపడింది. తొలిదశలోనే అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటే కథ తనదాకా వచ్చేది కాదని చురకలు వేసింది. అక్రమ నిర్మాణమే అయినప్పటికీ కూల్చివేత సక్రమంగా ఉండాలని హైడ్రాకు గడ్డిపెట్టింది. అసలు ఏ విధివిధానాల ప్రకారం కూలుస్తున్నారో వాటిని తన ముందు ఉంచాలని హైకోర్టు ఆదేశించింది. సదరు విధివిధానాల సంగతి తేల్చేవరకు నిర్మాణాల జోలికి పోవద్దని హెచ్చరించడం హైడ్రా అక్రమాలను పరోక్షంగా ఎత్తిచూపడమే. హైడ్రా వంటి అనాలోచిత చర్యల పుణ్యమా అని రాష్ట్రంలో, ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ కుదేలు కావడం తెలిసిందే. జలవనరుల హద్దుబద్దులు పరిరక్షించే సమున్నత లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రా పనితీరు మొదటినుంచీ సందేహాస్పదంగానే ఉన్నది.




నిబంధనలను గాలికి వదిలేసి దండయాత్రలా దూకుడుగా పోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పేదల పైకి బుల్డోజర్లు, పెద్దలకు జీహుజూర్ అన్నట్టుగా వివక్ష పాటించడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. మనది సంక్షేమ రాజ్యం. ఏది చేసినా ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని చేయాల్సిందే. మన ప్రజలను మన ప్రభుత్వమే శత్రుదేశీయుల్లా తరిమికొట్టడం విడ్డూరం. ఉన్నపళంగా వీధుల్లోకి నెట్టేస్తే నిర్వాసితులు హైడ్రాను తమ మీదకు ఉసిగొల్పిన సర్కార్‌ను మోటుమాటలతో కడిగిపారేస్తుండటం మనం చూస్తున్నాం. విపక్ష బీఆర్ఎస్ తనవంతుగా బాధితులను ఎప్పటికప్పుడు ఓదారుస్తూ ధైర్యం చెప్తున్నది. మరోవైపు ప్రభుత్వ అరాచకాలపై పోరాటం సాగిస్తున్నది. ఎఫ్‌టీఎల్ గుర్తింపు వంటి కనీస విధులను కూడా పట్టించుకోకుండా కూల్చివేతలకు పాల్పడుతుండటం బాధ్యతారాహిత్యం మాత్రమే కాదు, నిబంధనల ఉల్లంఘన కూడా అవుతుంది. అదీ న్యాయస్థానం చెప్పాల్సి రావడం దురదృష్టకరం. హైడ్రాకు హైకోర్టు గతంలో అనేకసార్లు అక్షింతలు వేసింది. ఈసారి గట్టిగానే తలంటు పోసింది. ఇప్పటికైనా హైడ్రా తన తీరు మార్చుకుంటుందా? ఎప్పటిలా ధిక్కారమే చూపుతుందా? అనేది త్వరలోనే తేలిపోతుంది.

# విద్యా,సామాజిక, పర్యావరణ రంగాలలో రామకృష్ణ సేవలు విశిష్టం





**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,కోట మండలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన ప్రముఖులకు జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలం నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. పోట్రు రామకృష్ణ విద్యా,సామాజిక, పర్యావరణ రంగాలలో విశిష్ట సేవలకు గాను "డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-2026"ను ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ, ప్రముఖ గాయకుడు యస్.పి. బాలసుబ్రమణ్యం సహచరుడు కలాంజలి,మన టి.వి సిఈఓ జ్యోతి చేతుల మీదుగా స్వీకరించారు. ఈ పురస్కారం రామకృష్ణ విద్యా సేవలకు గౌరవం తెచ్చిపెట్టడమే కాకుండా,ఇతర ఉపాధ్యాయులకు కూడా ప్రేరణగా నిలిచింది.రామకృష్ణ 2025--26 విద్యా సంవత్సరంలో అనేక వినూత్న కార్యక్రమాలను నిర్వహించి పలువురి ప్రశంసలు పొందారు. 2025 జూన్ 5న జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఎంపికైన మూడు పాఠశాలల్లో నిజాంపూర్ కె పాఠశాలకు స్థానం దక్కేలా కృషి చేసి "గ్రీన్ ఛాంపియన్ 2025" పురస్కారాన్ని మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అందుకున్నారు.అదేవిధంగ ఎస్సీఈఆర్టి తెలంగాణ విడుదల చేసిన "ట్రైల్ బ్లేజర్ 2025" పుస్తకంలో సంగారెడ్డి జిల్లా నుండి నిజాంపూర్ కె పాఠశాలకు, అలాగే గతంలో పనిచేసిన రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలకు స్థానం దక్కేలా చేశారు.ఈ సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ 2025లో సంగారెడ్డి జిల్లా నుండి ఎంపికైన నలుగురిలో రామకృష్ణతో పాటు ఆ పాఠశాల సునీత టీచర్ కూడా ఎంపిక కావడం విశేషం.పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలను ప్రతిబింబించే "బడిబాట 2025" కరపత్రాన్ని యస్.సి. ఆర్.టి.డైరెక్టర్ రమేష్, సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ, హైదరాబాద్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి,జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు.2025 ఆగస్టులో జరిగిన నేషనల్ స్టూడెంట్ పర్యావరణ పోటీలలో నిజాంపూర్ కె పాఠశాల 49 సర్టిఫికెట్లు సాధించి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విభాగంలో సంగారెడ్డి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా స్థాయి "వేస్ట్ టు వెల్త్" ఎగ్జిబిషన్ కార్యక్రమం లో కన్సోలేషన్ బహుమతి పొందడం, కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ 2025లో 88.5%తో నాలుగు స్టార్ రేటింగ్ సాధించడం వంటి విజయాలు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచాయి.2026లో హైదరాబాద్‌లో నిర్వహించిన పప్పెట్రీ పోటీలలో కూడా నిజాంపూర్ కాలనీ పాఠశాల,సంగారెడ్డి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం. అదనంగా,పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి.వీటితో పాటుగా రామకృష్ణ గతంలో పనిచేసిన రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాల మరియు మద్దికుంట ప్రాథమికోన్నత పాఠశాలలను అభివృద్ధి చేసి పలువురి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వి ద్యార్థులచే ప్రశంసలు పొందారు. సామాజిక సేవలో భాగంగా రామకృష్ణ ఇప్పటివరకు 22 సార్లు రక్తదానం చేసారు.పాఠశాలలో పర్యావరణము పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యాభివృద్ధిలో రామకృష్ణ విశేష కృషిని గుర్తిస్తూ తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ 2026 జనవరి 25న హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ప్రశంసా పత్రం, శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే కలెక్టర్ ప్రవీణ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు.గతంలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకున్న రామకృష్ణ ఇప్పటివరకు షుమారు గా 40 పురస్కారాలు అందుకున్నారు.విద్యా మరియు సామాజిక సేవల ద్వారా సమాజం,విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన సేవలు నిజంగా అభినందనీయం.

## ద్విచక్ర వాహనంతో అవుటర్‌పై ప్రయాణించిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని చలానాలు రూ. 1635 విధించిన

### ఇన్‌స్పెక్టర్ సి హెచ్ రాజు



**విజేత రాజేంద్రనగర్ :** కోత్వాల్‌గూడ లోని ఈకో పార్కుకు వచ్చి హైటెక్ సిటీకి వెళ్లేందుకు గూగుల్ మ్యాప్‌ను నమ్ముకుని ద్విచక్ర వాహనాలు నిషేధిత అవుటర్‌పై ప్రయాణించిన ఇద్దరు యువకులను రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకుని. రూ.1635 చొప్పున చలానాలు విధించారు.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 11వ తేదిన తేజేశ్వర్‌రావు, శివరాజ్ అనే యువకులు కోత్వాల్‌గూడ లోని ఈకో పార్కుకు వచ్చి హైటెక్ సిటీకి వెళ్లేందుకు గూగుల్ మ్యాప్ వేసుకున్నారు.దానిని అనుసరించి ఇంటికి వెళ్తున్న సమయంలో అవుటర్ రింగ్‌రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 17 వద్ద బారికేడ్లు లేకపోవడంతో వారు తమ ద్విచక్ర వాహనాలతో అవుటర్‌పై ప్రయాణించి గచ్చిబౌలికి వెళ్లారు. ఇది గమనించిన కొంతమంది అవుటర్‌పై వారు ప్రయాణిస్తున్న వాహనాల వీడియోలను సోషల్ మీడియాలో పెట్టారు.అవి వైరల్ కావడంతో చాలెంజ్‌గా తీసుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ వారి నుంచి వివరాలు సేకరించగా, అవుటర్‌పై ద్విచక్ర వాహనాలకు నిషేధం ఉన్నట్లు తమకు తెలియదనడంతోపాటు తమను క్షమించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పోలీసుల వారికి చలాన్ వేసి మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వదిలేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.

## సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం మరియు "అరైవ్ అలీవ్" కార్యక్రమం భాగంగా బుధవారం ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల, ఇబ్రహీంపట్నంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, రైడర్లకు హెల్మెట్ వినియోగం,సీట్ బెల్ట్ ధరించడం, మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, స్కూల్ పిల్లలను అనుమతికి మించి వాహనాలలో తీసుకెళ్లడం, స్కూల్ దగ్గర అధిక వేగం ప్రమాదాలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు లేఖలు రాశారు (ఉదా: "నాన్న, నా కోసం, అమ్మ కోసం మీరు హెల్మెట్ ధరించండి "), అలాగే విద్యార్థులు, పోలీసులు మరియు వాలంటీర్లు కలిసి చైల్డ్ రోడ్ సేఫ్టీ కోసం హ్యూమన్ చైన్ నిర్వహించారు. రోడ్ సేఫ్టీ ప్రమాణం (ప్లెడ్జి ) చేయించబడింది, స్కూల్ ప్రాంగణంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఎస్.ఎహ్.ఓ జితేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సిఎహ్.జితేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్ రెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ శాఖ నుండి జి.వి.ఎస్ అనూష (ఎఎంవిఐ/ఎంవిఐ), ఆర్ అండ్ బి శాఖ నుండి వినోద్ కుమార్ (ఎఈఈ), విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయం నిర్మాణానికి విరాళం అందించిన నాటకమండలి సభ్యులు





**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని పోచమ్మ దేవాలయం నిర్మాణానికి ఇటీవల జరిగిన వీరభద్రేశ్వర జాతర మహోత్సవం సందర్భంగా ప్రదర్శించిన పెద్దిరాజు పెద్దమ్మ పౌరాణిక నాటకంలోని పాత్రదారులకు కట్నకానుకల ద్వారా వచ్చిన 60,000/-(అరవై వేలు)రూపాయలను నాటక పాత్రధారులందరూ కూర్చుని మాట్లాడుకొని ఒకమంచి కార్యంకు ఇవ్వాలని తలచి బుధవారం గ్రామపెద్దల సమక్షంలో పోచమ్మ దేవాలయం నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు అలాగే ఆలయ నిర్మాణానికి తగిన సహాయసహకారాలు అందించడం జరుగుతుందని నాటకమండలి సభ్యులు తెలిపారు. మంచి ఆలోచనతో దైవకార్యంకు ఆర్థిక సహాయం చేసినందుకు పోచమ్మ దేవాలయ నిర్మాణ కమిటీ మరియు గ్రామ పెద్దలు,ప్రజలు నాటక పాత్రధారులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన మొక్కజొన్న పంట పరిశీలన



**విజేత నల్లబెల్లి :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన మొక్కజొన్న పంటను నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, అధికార పార్టీ ప్రజాప్రతినిధుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు, మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ వ్యవసాయ అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు.పంట నష్టం పై పూర్తి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులకు తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏడిఏ దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణ, వ్యవసాయ అధికారి రజిత, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, జిల్లా సభ్యులు మునీందర్, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బౌసింగ్, నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, వేముల సంపత్ రెడ్డి, వెంగళ దాస్, రమేష్, జంగిలి మోహన్, పోగుల కుమారస్వామి, వైనాల పవన్, రఫీద్ నాయక్, సర్పంచ్ భూక్య భాస్కర్ రమణ, గ్రామాధ్యక్షులు రమేష్ నాయక్, వెంకన్నతో పాటు రైతులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన విద్యా, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ కు ఆత్మీయ అభినందనలు తెలిపిన... శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**విజేత జీలుగుమిల్లి :** లోకేష్ సమర్థ నాయకత్వం, పనితీరుతో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలపడనుంది లోకేష్ ఎంపికతో యువతకు, నూతన ఆలోచనలకు పార్టీలో ప్రాముఖ్యత కల్పించినట్లైంది...అదే సమయంలో క్షేత్రస్థాయి కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా లోకేష్ నాయకత్వంలో తామంతా సమష్టిగా పనిచేయనున్నాం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన పార్టీ నేతలు, క్షేత్రస్థాయి కార్యకర్తలతో మమేకమై పనిచేస్తున్నారు రాబోయే రోజుల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మరింతగా గొప్పగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఒక వైపు మంత్రిగా విద్యా, ఐటీ శాఖల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకురావడంతో పాటు, మరోవైపు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను తీసుకురావడంలో, యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఆయన పడుతున్న కష్టం అసామానం తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అత్యంత సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తిస్తారని ఆకాంక్షించిన శాప్ డైరెక్టర్ జగదీశ్వరి తెలుగు దేశం పార్టీ నూతన కార్యవర్గంలో చోటు దక్కిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతటవే వస్తాయనడానికి, మండల స్థాయి నేతలకు కీలకమైన పొలిట్ బ్యూరో లో అవకాశం కల్పించడమే ఒక గొప్ప నిదర్శనం అని ఆమె అన్నారు.

## మనబడి కార్యక్రమానికి ముచ్చింపుల తండాలో మంచి స్పందన



**విజేత నల్లబెల్లి :** ముచ్చింపుల తండాలో నిర్వహించిన మనబడి కార్యక్రమంలో సర్పంచ్ మచ్చిక రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, అంగోత్ రమ, గ్రామ పెద్దలు శ్రీరాముల కోటేశ్వర్లు, అంగోత్ పూలసింగ్ పాల్గొన్నారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మూడు సంవత్సరాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ప్రయివేట్ పాఠశాలలకన్నా ప్రభుత్వ పాఠశాలలు పిల్లలకు సమగ్ర విద్యను అందిస్తున్నాయని తెలిపారు. "ప్రయివేట్ పాఠశాల వదు ప్రభుత్వ పాఠశాల ముద్దు" నినాదంతో అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జగన్నాథపురం అభివృద్ధికి సరికొత్త ప్రణాళికలు

### కుంజా వినోద్





**విజేత,ములకలపల్లి :** జగన్నాథపురం గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని, నిబంధనల ప్రకారం రోడ్డు విస్తరణకు మద్దతు తెలపాలని జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ కోరారు. బుధవారం నాడు ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా రెండోసారి నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత నెల 6వ తేదీన అధికారులు ఇచ్చిన నోటీసుల ప్రకారం, మెయిన్ రోడ్డు నుండి పంచాయతీ ఆఫీస్ వరకు ఇరువైపులా ఉన్న వ్యాపారస్తులు ఆర్ అండ్ బి పరిధిలోకి వచ్చే కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు.ఈ విస్తరణ పనులు కేవలం జగన్నాథపురం గ్రామ భవిష్యత్తు మరియు అభివృద్ధి కోసమేనని, దీనికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.అభివృద్ధి పనుల విషయంలో గ్రామస్థులు ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వానికి మీరు సహకరిస్తే, మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని సర్పంచ్ భరోసా ఇచ్చారు."మన గ్రామం బాగుపడాలంటే రహదారుల విస్తరణ ఎంతో అవసరం. వ్యాపారస్తులు, ప్రజలు విశాల హృదయంతో స్పందించి అధికారులకు సహకరించాలి."సర్పంచ్ కుంజా వినోద్, తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు పంచాయతీ సెక్రెటరీ ఇబ్రహీం, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది మరియు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోళ్లు నిలిపివేతపై రైతుల ఆగ్రహం రాస్తారోకోతో నిరసన





**విజేత నల్లబెల్లి :** మొక్కజొన్న కొనుగోళ్లు నిలిపివేయడంతో నల్లబెల్లి మండలంలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నల్లబెల్లి శనిగరం క్రాస్ వద్ద హైవేపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. కొనుగోళ్లు తిరిగి ప్రారంభించి వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఆశలు కలిగించినా, ప్రస్తుతం రైతులకు ఆవేదనగా మారింది. కనీస మద్దతు ధర 2400గా ప్రకటించినా ఆ ధరకు పంట అమ్ముకునే పరిస్థితి లేదని రైతులు తెలిపారు. పదిహేను రోజులు గడిచినా కేవలం రెండు లారీలు మాత్రమే కొనుగోలు చేయగా, మరికొన్ని లారీల పంట కేంద్రం వద్దే పేరుకుపోయిందన్నారు. అధికారులు సమయానికి రాకపోవడంతో ఎండలో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఎండ తీవ్రతతో పాటు అకాల వర్షాల ముప్పు పంట నాణ్యతపై ప్రభావం చూపుతుందని రైతులు చెప్పారు. ప్రారంభంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ప్రభుత్వాన్ని నమ్మి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. రోజురోజుకు ఆందోళన పెరుగుతోందని తెలిపారు.రాస్తారోకో కారణంగా హైవేపై వాహనాలు నిలిచిపోగా, పోలీసులు చేరుకుని రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.

## ఏనుగు లింగారెడ్డి పార్థివ దేహానికి నివాళు లర్పించి పాడె మోసి కడసారి కన్నీటి వీడ్కోలు పలికిన నాయకులు,ప్రజలు....





**విజేత మామడ:** గుండెపోటుతో మరణించిన నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏనుగు లింగారెడ్డి అంత్యక్రియలు బుధవారం రోజున మండలంలోని న్యూ సాంగ్వి గ్రామంలో జరిగాయి.ప్రజలు,అభిమానులు నాయకులు వేల సంఖ్యలో హాజరై తమ అభిమాన నేతకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు కాలంలో సమీకరణాలు మారి రాజకీయంగా దూరం పెరిగినా గానీ తిరిగిరాని లోకాలకు వెళ్లిన మిత్రుడి పార్థివదేహాన్ని సహచర మిత్రులు చిక్యాల హరీష్ రావు, కూచాడి శ్రీహరి రావు, తదితరులు తమ భుజం అందించి పాడే మోసి శోకతప్త హృదయాలతో చితికి తరలించారు.అంతిమయాత్రలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి, ఏపీపీఎస్సీ మాజీ సభ్యులు పైడిపల్లి రవీందర్రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన సీనియర్ నేతలు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, తోట సత్యం, ఎంబడి రాజేశ్వర్, రామేశ్వర్ రెడ్డిమహిపాల్ రెడ్డి, డాక్టర్ సుభాష్ రావు, భూపాల్ రెడ్డి, మహమ్మద్ రఫీ, రోడ్డ మారుతి, బొల్లోజి నరసయ్య, చంద్రశేఖర్ గౌడ్, వినాయక్ రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లలు స్వతంత్ర్యంగా ఎదగాలి

### సమాజంలో ఒక రోల్ మాడల్ గా ఉండాలి ఎస్ ఐ జాదవ్ సుహాసిని.





**విజేత ఏర్గట్ల:** ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసినందుకే తాను ఈ స్థాయిలో ఉన్నానని మెండోరా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ జాదవ్ సుహాసిని తెలిపారు. ఏర్గట్ల లోని పీ.ఎం.శ్రీ జడ్పీహెచ్ఎస్ ఏర్గట్ల లో నిర్వహించిన లిలిఇంట్రక్షన్ ఆఫ్ గర్ల్ స్టూడెంట్ విత్ రోల్ మాడల్‌లి కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదివిన విషయాన్ని గర్వంగా చెప్పుకుంటానని అన్నారు. విద్యార్థులంతా ఉన్నత చదువులు చదవాలని ఎస్.ఐ. పిలుపునిచ్చారు. ఏ విషయమైనా దృఢంగా నమ్మి కష్టపడితే కచ్చితంగా విజయం సాధించవచ్చు అని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు తమ కాళ్ళ మీద నిలబడాలని సూచించారు. సమాజంలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, తమ పోలీస్ స్టేషన్కు ఇలాంటి కేసులు అనేకం వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు స్వతంత్రంగా తమ కాళ్లపై తాము జీవించగలిగితే ఇలాంటి సమస్యలన్నీ తగ్గుతాయని పేర్కొన్నారు. ఉద్యోగం సంపాదించడం, ఏదైనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం వల్ల స్వయం సమృద్ధి సాధించవచ్చని తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ ప్రపంచంలో లక్ష్యమంటూ లేని మనిషి ఉండడని, కానీ ఆ లక్ష్యాలు పెడదారిన పట్టే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం గొప్ప కాదని, దాన్ని ఆచరణలో పెట్టడం గొప్పతనం అని తెలిపారు. లక్ష్యం ఎప్పుడూ గొప్పగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా తాను జీవితంలో పడిన కష్టాలను గుర్తు చేసుకుంటూ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని పి.జ్యోతి భావోద్వేగానికి గురయ్యారు. చిన్నప్పుడు ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చామని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రసాద్, సమిత, ఎస్ .శ్రీనివాస్, విజయ్, రాజేందర్, రాజనర్సయ్య, గంగాధర్, కే శ్రీనివాస్, జ్యోతి, ట్వింకిల్ కుమార్, నరేష్, గంగ మోహన్, కోమలి, రిషిక, కృష్ణవేణి, శ్రీలత పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాడైపోతున్న గ్రామాల క్రీడా ప్రాంగణాలు





**విజేత నల్లబెల్లి :** గ్రామాలు, మండల కేంద్రాల్లో కోట్లాది రూపాయలతో నిర్మించిన క్రీడా ప్రాంగణాలు ప్రస్తుతం ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాడైపోతున్నాయి. ప్రజలకు క్రీడలను ప్రోత్సహించేందుకు, గ్రామీణ యువతను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు నిర్మించిన ఈ మైదానాలు ఇప్పుడు నిర్జీవంగా మారిపోయాయి. రహదారుల వెంట "తెలంగాణ క్రీడా ప్రాంగణం" అనే బోర్డులు కనిపిస్తున్నప్పటికీ, వాటి వెనుక ఉన్న మైదానాల పరిస్థితి దయనీయంగా ఉంది. ముళ్లపొదలు పెరిగిపోవడం, చెట్లు అల్లాడిపోవడం, నిర్వహణ లేకపోవడం వంటి కారణాలతో క్రీడాకారులు దూరంగా ఉండాల్సి వస్తోంది. కొన్ని చోట్ల ఈ ప్రాంగణాలు మద్యం సేవించే వారి అడ్డాలుగా మారిపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. ఒకప్పుడు గ్రామీణ యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ క్రీడా మైదానాలు ప్రస్తుతం ఎవరికీ ఉపయోగపడని ప్రదేశాలుగా మారిపోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రీడలు ఆరోగ్యం, క్రమశిక్షణ, భవిష్యత్తుకు పునాది అయినప్పటికీ, ప్రస్తుతం గ్రామాల్లో క్రీడలపై ఆసక్తి తగ్గిపోవడానికి ఇదే ప్రధాన కారణమని వారు అంటున్నారు. పోలీసు, ఆర్మీ, భద్రతా దళాల నియామకాలకు సిద్ధమయ్యే యువతకు రన్నింగ్, వ్యాయామం కోసం సరైన స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యోగా, వ్యాయామం వంటి అంశాలు కేవలం పేరుకే పరిమితమవుతున్నాయని యువత పేర్కొంటున్నారు. ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం, శిక్షణ కేంద్రాలు, సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించినప్పటికీ, వాటి అమలు మాత్రం కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. క్రీడా ప్రాంగణాలను శుభ్రపరిచి, లైట్లు, నీటి సౌకర్యం, రన్నింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసి, యోగా గురువులు, కోచ్‌లను నియమించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఉదయం, సాయంత్రం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి నెల గ్రామీణ క్రీడోత్సవాలు చేపడితే ఈ మైదానాలు మళ్లీ చైతన్యవంతమవుతాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్రామాల క్రీడా ప్రాంగణాలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బయటకు వెళ్తున్నారా సూర్యుడుతో జాగ్రత్త

### భానుడి భగభగ 41 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

**విజేత చొప్పదండి :** రాష్ట్రంలో పరితల ఆవర్తన ప్రభావంతో సాధారణం కన్నా 2 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలుఅధికంగానమోదవుతున్నాయి.భానుడి ప్రతాపానికిగరిష్ట 42,కనిష్ఠ ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గకపోవడంతో రాత్రిపూట కూడా ఉక్కబోత నెలకొంటోంది.మరింత పెరిగే అవకాశంజిల్లాలో రాగల ఐదు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40-44 డిగ్రీల సెల్సియస్ వరకు, కనిష్ట ఉష్ణోగ్రతలు 25-28 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని గాలిలో తేమ ఉదయం 45-55 శాతం, మధ్యాహ్నం 10-15 శాతం వరకు ఉంటుంది. అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉన్నా, ఏప్రిల్ మొదటి పక్షంతో పోలిస్తే సగటు ఉష్ణోగ్రత మరింత అధికమయ్యేఉన్నాయి.

**జాగ్రత్తలు పాటించాలి:**

వడదెబ్బకు గురైతే శరీర ఉష్ణోగ్రత పెరగడం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, కండరాల నొప్పులు, నీరసంగా ఉండటం, గుండె వేగంగా కొట్టుకోవడం, నాలుక పొడిబారడం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వెంటనే బాధితుడిని నీడకు తీసుకెళ్లి, తడి బట్టతో శరీరం తుడిచి, చల్లని నీరు, తాగించి ఉపశమనం పొందాక ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు నెత్తిన టోపీ, తువాలు వంటివి తప్పనిసరిగా ధరించాలి. నూలు దుస్తులనే వేసుకోవాలి. నీరు అధికంగా తాగాలి. కొబ్బరి నీరు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగవచ్చు. పిల్లలు, వృద్ధులు ఎండలో తిరగకుండా చూడాలి. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని వైద్యులు సూచిస్తున్నారు.



**పట్టణ ప్రజలు వీధి వ్యాపారస్తులు జాగ్రత్తలు పాటించాలి చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్**

చొప్పదండిపట్టణ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని వాతావరణ శాఖ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని హెచ్చరిస్తున్నందున పట్టణవాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఎండలోకి వెళ్ళొద్దని కోరారు అధిక ఉష్ణోగ్రతలు వేడి గాలుల వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు వీలైనంతవరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలని రైతుల షెడ్లలో నివసించేవారు వేడి తగలకుండా తడి గోనే సంచులు కప్పుకోవడం వంటి చర్యలు తీసుకోవాలని నీటిని ఎక్కువగా తాగాలని ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున భవన నిర్మాణ కార్మికులు మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు విరామం తీసుకోవడం ఫుట్ పాత్ వ్యాపారులు పండ్లు కూరగాయల వ్యాపారులు తప్పనిసరిగా గొడుగులు ఏర్పాటు చేసుకోవాలని తరచు నీళ్లు తాగుతూ ఉండాలని అన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వేసవి తాపం నుంచి ప్రజలను కాపాడేందుకు మున్సిపాలిటీ తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు ఉచిత మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని పట్టణంలో నీటి ఎద్దులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు ప్రజలంతా అధికారుల సూచనలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు.





## ఏనుగు లింగారెడ్డి పార్థివ దేహానికి నివాళు లర్పించి పాడె మోసి కడసారి కన్నీటి వీడ్కోలు పలికిన నాయకులు,ప్రజలు....



**విజేత మామడ:** గుండెపోటుతో మరణించిన నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏనుగు లింగారెడ్డి అంత్యక్రియలు బుధవారం రోజున మండలంలోని న్యూ సాంగ్వి గ్రామంలో జరిగాయి.ప్రజలు,అభిమానులు నాయకులు వేల సంఖ్యలో హాజరై తమ అభిమాన నేతకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు కాలంలో సమీకరణాలు మారి రాజకీయంగా దూరం పెరిగినా గానీ తిరిగిరాని లోకాలకు వెళ్లిన మిత్రుడి పార్థివదేహాన్ని సహచర మిత్రులు చిక్యాల హరీష్ రావు, కూచాడి శ్రీహరి రావు, తదితరులు తమ భుజం అందించి పాడే మోసి శోకతప్త హృదయాలతో చితికి తరలించారు.అంతిమయాత్రలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి, ఏపీపీఎస్సీ మాజీ సభ్యులు పైడిపల్లి రవీందర్రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన సీనియర్ నేతలు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, తోట సత్యం, ఎంబడి రాజేశ్వర్, రామేశ్వర్ రెడ్డిమహిపాల్ రెడ్డి, డాక్టర్ సుభాష్ రావు, భూపాల్ రెడ్డి, మహమ్మద్ రఫీ, రోడ్డ మారుతి, బొల్లోజి నరసయ్య, చంద్రశేఖర్ గౌడ్, వినాయక్ రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ...



**విజేత మామడ:** మండల అంబులెన్సు ని నిర్మల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, జిల్లా ఇంచార్జి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్స్, మందులు,ఆక్సీజన్ నిల్వలు పరిశీలించి చూసారు. బాధితుల నుండి సమాచారం అందినపుడు సకాలంలో చేరి తక్షణమే వైద్యం అందించాలని సూచించారు. మామడ సిబ్బంది ఈఎంటి సురేష్ ,పైలట్ హఫీజ్ లు వున్నారు


## బర్డర్ కోఆర్డినేషన్ క్రైమ్ మీటింగ్






**విజేత కృష్ణ :** కర్ణాటక రాష్ట్రంలోని రైయిచూర్ జిల్లా శక్తి నగర్ గెస్ట్ హౌస్‌లో, రైయిచూర్ జిల్లా ఎస్పీ అరుణ్ష్ గిరి ఆధ్వర్యంలో బోర్డర్ పోలీసు అధికారులతో సమన్వయ క్రైమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది అని ఈ సమావేశంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన సరిహద్దు జిల్లాల పోలీసు అధికారులు మరియు తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల, నారాయణపేట జిల్లాల ప్రతినిధులు, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా తరఫున మక్తల్ సీఐ రామ్ లాల్, కృష్ణ ఎస్ఐ ఎస్.ఎం. నవీద్ హాజరయ్యారు అని సరిహద్దు ప్రాంతాల్లో చట్టం మరియు శాంతి భద్రతలు కాపాడేందుకు పరస్పర సమన్వయం ఎంతో కీలకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రాల మధ్య నేరస్తుల కదలికలను అరికట్టడం, నేరాల నియంత్రణలో సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం కోసం సమాచారం పంచుకోవడం అవసరమని అంతేకాకుండా, బార్డర్ ప్రాంతాల్లో జరిగే నేరాలపై తక్షణ సమాచార మార్పిడి కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి, నిరంతరం అప్డేట్స్ షేర్ చేసుకోవాలని నిర్ణయించారు. ఈ తరహా సమన్వయ సమావేశాలు సరిహద్దు ప్రాంతాల్లో నేర నియంత్రణకు ఎంతో ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రాల మధ్య సమన్వయంతో పని చేయడం ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయగలమని వారు తెలిపారు.

## గుండెపోటుతో మరణించిన అరవింద్ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్, హరీష్ రావు





**విజేత, ఇబ్రహీంపట్నం :-** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సోదరుడి కుమారుడు, బీఆర్ఎస్ నాయకులు, వక్త కర్నె అరవింద్ ఇటీవల గుండె పోటుతో మరణించిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావులు బుధవారం ఇబ్రహీంపట్నంలోని వారి నివాసానికి వెళ్లి అరవింద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కర్నె ప్రభాకర్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కేటీఆర్ ధైర్యం చెప్పిరు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి), బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా సంక్షేమ అధికారి



**విజేత మామడ:** జిల్లా సంక్షేమాధికారి వినూత్న బుధవారం రోజున పొన్కల్ 2,కొరిటికల్ 1, మరియు పరిమండల్ 2 అంగన్వాడీ సెంటర్లు తనిఖీ చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు.పిల్లలతో మాట్లాడి న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది.ఇందులో సిపిడిఓ శ్రీలత సూపర్వైజర్ రజిని దేవి ఉన్నారు.

## గురుదక్షిణగా గురువు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### శారద విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం రూపాయలు రెండు లక్షల పదివేలు



**విజేత చొప్పదండి :** సీనియర్ పాత్రికేయులు,2006 నుండి14వరకు శారదా స్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేసిన సంబోజి శేఖర్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గురువుకు గురుదక్షిణగా పూర్వ విద్యార్థులు 2,10,000రూపాయలను ఆర్థికసహాయం అందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మా జీవితాలకు వెలుగు చూపిన దీప స్తంభం జ్ఞానం మాత్రమే కాదు,విలువలునేర్పినమహానుభావుడు మాహృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే ఆదర్శ గురువుఅనిగుర్తుచేసుకున్నారు.ఆయన అకాల మరణం తీరని లోటని మమ్మల్ని విడిచిపోయిన ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామనితెలిపారు.ఆయన చూపిన మార్గంలోనే మేము ముందుకు సాగుతామని, ఆయనచేసి బోధనలు ఎప్పటికీ మా జీవితాలకు మార్గదర్శకం అని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు జగన్మోహన్, రత్నాకర్, మల్లేశం, స్వప్న లు అభినందించారు.

## నల్లబెల్లి మండల కేంద్రంలో ఘనంగా దళిత రత్న అవార్డు గ్రహీత సన్మానం



**విజేత నల్లబెల్లి :** మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాలయం ఆవరణలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత పరికి రత్నంను దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిటిఎఫ్ మండల అధ్యక్షులు కందుల గోవర్ధన్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర మహనీయుల ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ కనకరాజు ఇటుక రాజ్ కుమార్ చేతుల మీదుగా పరికి రత్నం దళిత రత్న అవార్డును స్వీకరించారని తెలిపారు. ఈ సందర్భంగా నల్లబెల్లిలో ఘనంగా సన్మానించడం ఆనందకరమని పేర్కొన్నారు.ఇక పరికి రత్నం గారి సేవలను కొనియాడుతూ, గత 30 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ అనేక మందికి చేయూతనిస్తున్నారని అన్నారు. సమాజ సేవ పట్ల అచంచల సంకల్పంతో పేదవారికి సహాయం చేస్తూ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ఇలాంటి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డును ప్రదానం చేయడం అభినందనీయమని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని అవార్డులు అందుకుని మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యలు అభ్యసించిన సామాజిక సేవకులు సమాజానికి మరింత సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు పులి రమేష్ గౌడ్, ముచ్చింపుల ఉపసర్పంచ్ బొట్ల దయాకర్, మాదిగ రాజశేఖర్, నల్లబెల్లి జిపిఓ సిహెచ్ ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.


## రంగాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం రంగాపూర్-3,4&5 అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జాతీయ పోషణ పక్ష అవగాహన కార్యక్రమాలు ఏప్రిల్ 9 వ తేదీ నుండి 23 తేదీ వరకు అన్ని అంగన్వాడి కేంద్రాలలో , గ్రామ పరిధిలో, సెక్టార్ పరిధిలో, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరియు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం. థీమ్: శిశువు జీవితంలోనీ తొలి ఆరు సంవత్సరాలు మెదడు వికాసాన్ని పెంపొందించడం. ఈ నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో జరిగే సేవలు గూర్చి మరియు ఆహార పదార్థాల పంపిణీ, అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, గర్భం ధరించిన నుండి బిడ్డకు జన్మనిచ్చిన రెండు సంవత్సరాల వరకు ఉన్న దశ 1000 రోజులు ప్రాముఖ్యత గురించి ఆరోగ్య సేవలు మరియు గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు కిశోర బాలికలకు చిక్కి ప్యాకెట్స్ , ఇమినైజేషన్ ,పూర్వ ప్రాథమిక విద్య ,విషయాల గూర్చి చర్చించుకోవడం జరిగింది. ముఖ్యంగా చిరుధాన్యాలు ప్రతిరోజు ఆహారంలో భాగంగా అలవాటు చేసుకోవడం, జంక్ ఫుడ్స్, ప్యాకెట్ ఫుడ్ మరియు ప్రాసెస్ చేసిన ఫుడ్స్ అవాయిడ్ చేయండి. ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలను తినాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గర్భిణీలు ,బాలింతలు ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు, మూడు నుండి ఆరు సంవత్సరముల పిల్లల తల్లులు , కిశోర బాలికలు అంగన్వాడి టీచర్స్,ఆయాలు ,ఆశా వర్కర్ మరియు తల్లులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లలు స్వతంత్ర్యంగా ఎదగాలి

### సమాజంలో ఒక రోల్ మాడల్ గా ఉండాలి ఎస్ ఐ జాదవ్ సుహాసిని.





**విజేత ఏర్గట్ల:** ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసినందుకే తాను ఈ స్థాయిలో ఉన్నానని మెండోరా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ జాదవ్ సుహాసిని తెలిపారు. ఏర్గట్ల లోని పీ.ఎం.శ్రీ జడ్పీహెచ్ఎస్ ఏర్గట్ల లో నిర్వహించిన లిలిఇంట్రక్షన్ఆఫ్ గర్ల్ స్టూడెంట్ విత్ రోల్ మాడల్‌లి కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదివిన విషయాన్ని గర్వంగా చెప్పుకుంటానని అన్నారు. విద్యార్థులంతా ఉన్నత చదువులు చదవాలని ఎస్.ఐ. పిలుపునిచ్చారు. ఏ విషయమైనా దృఢంగా నమ్మి కష్టపడితే కచ్చితంగా విజయం సాధించవచ్చు అని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు తమ కాళ్ళ మీద నిలబడాలని సూచించారు. సమాజంలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, తమ పోలీస్ స్టేషన్కు ఇలాంటి కేసులు అనేకం వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు స్వతంత్రంగా తమ కాళ్లపై తాము జీవించగలిగితే ఇలాంటి సమస్యలన్నీ తగ్గుతాయని పేర్కొన్నారు. ఉద్యోగం సంపాదించడం, ఏదైనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం వల్ల స్వయం సమృద్ధి సాధించవచ్చని తెలిపారుఅనంతరం ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ ప్రపంచంలో లక్ష్యమంటూ లేని మనిషి ఉండదని, కానీ ఆ లక్ష్యాలు పెడదారిన పట్టే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం గొప్ప కాదని, దాన్ని ఆచరణలో పెట్టడం గొప్పతనం అని తెలిపారు. లక్ష్యం ఎప్పుడూ గొప్పగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా తాను జీవితంలో పడిన కష్టాలను గుర్తు చేసుకుంటూ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని పి.జ్యోతి భావోద్వేగానికి గురయ్యారు. చిన్నప్పుడు ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చామని విద్యార్థులకు వివరించారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రసాద్, సమిత, ఎస్ .శ్రీనివాస్, విజయ్, రాజేందర్, రాజనర్సయ్య, గంగాధర్, కే శ్రీనివాస్, జ్యోతి, ట్వింకిల్ కుమార్, నరేష్, గంగ మోహన్, కోమలి, రిషిక, కృష్ణవేణి, శ్రీలత పాల్గొన్నారు.

## సదాశివపేటమండల పరిధిలోని ఇశ్రాతాబాద్ గ్రామంలో జల మహోత్సవ కార్యక్రమం





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని ఇంజనీర్ రవికుమార్ తెలిపారు. సదాశివపేటమండలం ఇశ్ర తాబాద్ గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించడం జరుగుతుందని, నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ తో పాటు ఇంజనీర్ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు బలరాం రాములు, రమేష్, ఇర్ఫాన్, అబ్దుల్ రషీద్ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్, నవీన్ కుమార్ పంచాయతీ కార్యదర్శి నర్సింలు,పంచాయతీ సిబ్బంది అంగన్వాడి టీచర్ ఈశ్వరమ్మ, ఆశా వర్కర్ హెల్త్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్, ల్యాబ్ అసిస్టెంట్ చిరంజీవి,నాగేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎంబిబిఎస్ విద్యార్థికి 1.5 లక్షల ఆర్థిక సాయం

### బిఆర్ఎస్ పార్టీ చొరవతో గిరిజన విద్యార్థినికి సకాలంలో ఆర్థిక తోడ్పాటు



**విజేత.వాజేడు / :** ములుగు జిల్లా వాజేడు మండలంలో గిరిజన విద్యార్థి అయిన వాజేడు మండలానికి చెందిన తల్లాడి. శే సయ్య. యశోద దంపతుల కుమార్తె అయిన నవ్య జ్ఞాపిక కరీంనగర్ లోని చేల్మెడ అనంద రావు మెడికల్ కాలేజ్ లో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది ఆర్థిక స్తోమత లేక చదువు నిలిచిపోయే పరిస్థితి నెలకొనడంతో విషయం తెలుసుకున్న వాజేడు మండల బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి మాజీ నూగురు మార్కెట్ కమిటీ చైర్మన్ బోధ బోయిన బుచ్చయ్య జిల్లా నాయకులకు వివరించారు. వెంటనే స్పందించిన జిల్లా నాయకులు గుడవర్తి నరసింహమూర్తి. కాకులమర్రి లక్ష్మణ బాబు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఏర్పాటు చేశారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ జల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్లు ప్రకాష్ చేతుల మీదుగా విద్యార్థిని తల్లిదండ్రులకు సహాయం అందజేశారు. సకాలంలో అందించిన ఈ ఆర్థిక సహాయం వల్ల చదువు కొనసాగించేందుకు ఎంతో ఉపయోగపడిందని పేర్కొంటూ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల కో ఆప్షన్ సభ్యులు నిజాముద్దీన్ పార్టీ సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు. పాయం జానకి రమణ. ము దుంబా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ం

## విద్యార్థులచే రోడ్డు భద్రత, హెల్మెట్ ధారణ పై అవగాహన కార్యక్రమం





**విజేత నర్సింహులపేట :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు రోడ్డు భద్రత, ద్విచక్ర వాహన చోదకులు (శిరో కవచం ) హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే కలిగే ప్రాణనష్టం గురించి తెలియజేశారు, హెల్మెట్ లేకుండా ప్రయాణించటం మూలంగా ఆ ఒక్క వ్యక్తే రోడ్డుపై పడటం కాదు, అతని కుటుంబం మొత్తం కూడా రోడ్డుపై పడుతుందని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించటం మూలంగా జరిగే ప్రాణ నష్టం గురించి ప్రజలలో చైతన్యం కలిగేలా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవ హారంగా ఏర్పడి, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని,ప్రతి ద్విచక్ర వాహన చోదకులురోడ్డు పై ప్రయాణించేటప్పుడు తప్పకహెల్మెట్ ధరించాలని ప్రతిజ్ఞ చేశారు,అక్కడ నుండి ప్రధాన చౌరస్తా వరకుర్యాలీగా వెళ్లి,హెల్మెట్ లేకుండా ప్రయాణించటం వల్ల కలిగే ప్రాణ నష్టం గురించి ఒక చక్కటి లఘు నాటికను ప్రదర్శించి, హెల్మెట్ వాడకంపై ప్రజలలో చైతన్యం కలిగేలా చేశారు, ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి, బి రామ్మోహనరావు, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కే. శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ చొప్పదండి రూరల్ నూతన కార్యవర్గం

### ప్రకటించిన గంగాడి కృష్ణారెడ్డి



**విజేత చొప్పదండి :** భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల రూరల్ శాఖ కార్యవర్గాన్నిజిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ప్రకటించారు ఉపాధ్యక్షులుగా గన్ను నరసింహారెడ్డి, గొల్ల సునంద, బద్దెనపల్లి రాజేందర్, సింగసాని కనకయ్య, ప్రధానకార్యదర్శులుగా ఎడ్ల సురేష్ కొమ్ము రమేష్కార్యదర్శులుగా కాగిత సాయి కృష్ణ, ఐద మారుతి,కొత్తూరి భూమయ్య,కళ్లెం లతకోశాధికారిగా కనకం మమత తోపాటు 34 మంది మండల కార్యవర్గ సభ్యులను నియమించారు. యువ మోర్చా అధ్యక్షులుగా పెద్ది వీరేశంకిసాన్ మోర్చా అధ్యక్షులుగాఏనుగు దామోదర్ రెడ్డిఓ బి సి మోర్చా అధ్యక్షులుగా గుంటరవి మహిళా మోర్చా అధ్యక్షులుగాగాండ్ల రమ్యఎస్సీ మోర్చా అధ్యక్షులుగామడిపల్లి రాజుమైనార్టీ మోర్చా అధ్యక్షులుగామహమ్మద్ రఫీ లను నియమించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు.

# వెలుగు నింపే కార్మికుల బతుకుల్లో చీకట్లు?

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**విజేత,హైదరాబాద్ ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ఒక్క పది నిమిషాలు కరెంటుపోతే మనం అల్లాడిపోతాం.అంతేకాదు, పన్నెండు గంటలు డ్యూటీ చేస్తేనే అయోమయమవుతాం. మరి అలాంటిది కరెంటు కార్మికుల పరిస్థితి ఎప్పుడైనా చూశారా? ఇరవై నాలుగు గంటలు, ఎప్పుడు పడితే అప్పుడే, ఎండైనా, వానైనా, రాత్రైనా, ప్రమాదకరమైన పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలెక్కి పనిచేస్తారు. ఏ చిన్న తప్పిదం జరిగినా ప్రాణానికే ముప్పు. అయినా వాళ్లు వెనకంజ వేయరు. ఎందుకంటే, వారు పనిచేయకుంటే సమాజమే అంధకారమవుతుంది కాబట్టి. మరి అంత శ్రమించేవారికి జీతమెందుకు తక్కువ అనుకుంటున్నారా? అదే ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సింది. ”ఒక గుడ్డివాడరికి చూపు రాగానే మొట్టమొదట విసిరేసేది అప్పటివరకు సహాయపడిన చేతికర్రనే”అన్నట్లు ఓడిపోయినా నాయకులకు, గెలిచినా నాయకులకు కరెంటు కార్మికులు చేతి కర్రలాంటోళ్లు. వాళ్లకి పదవి రాగానే కరెంటు కార్మికులను కంటికి కనపడకుండా తిరుగుతారు. అప్పటిదాకా ‘మేము ఉన్నాం మీకు అది చేస్తాం ఇది చేస్తా’ అన్నోళ్లే ఆఖరికి ఏమి చేయలేని పరిస్థితి..తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత హోదా కల్పించాడని ఏండ్లతరబడి మొత్తుకున్నా ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఇగ చేస్తాం, అగ చేస్తాం అని చెప్పుడే తప్ప చేసిందేమిలేదు. గత 18 ఏళ్లకు పైగా తెలంగాణ విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ కార్మికులుగా సేవలందిస్తున్నవారు. అప్పటి తెలంగాణ ఉద్యమ సమయంలో, వీరి సేవలను క్రమబద్ధీకరిస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హామీనిచ్చారు. ఆ హామీ నెరవేరకపోవడంతో, 2016లో విద్యుత్ కార్మిక సంఘాలతో కలిసి నిరసన తెలిపారు. నిరసన కారణంగా జూలై 28, 2017న పారిశ్రామిక వివాదాల చట్టం,1947లోని సెక్షన్ 12(3) ప్రకారం ఒప్పందం కుదిరింది. జూలై 29, 2017న సంస్థలో విలీనం చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంతవరకు చూస్తే సమస్య పరిష్కారం దిశగా వెళ్లినట్టే కనిపించింది. ముఖ్యమంత్రి అసెంబ్లీలో, గవర్నర్ ప్రసంగం ద్వారా 23,667 మంది కార్మికులను క్రమబద్ధీకరించినట్లు ప్రకటించారు. కానీ, కార్మికుల రెగ్యులరైజేషన్ అనే ప్రక్రియ అనేక మలుపులు తిరుగుతూ కార్మికులకు పూర్తిస్థాయి క్రమబద్ధీకరణకు బదులుగా, పాత ఉత్తర్వులను రద్దు చేసి, ఫ్యాక్టరీల చట్టం 1946 స్టాండింగ్ ఆర్డర్స్ సర్వీస్ రూల్స్‌ను ప్రవేశపెట్టింది. దీనివల్ల



అధికారికంగా శాశ్వత హోదా లేకుండానే కార్మికులకు వేతనాలు చెల్లిస్తున్నారు. ”చెప్పుకొని మురువు చూసుకొని ఏడువు” అన్నట్లు వీరు సమాజం దృష్టిలో శాశ్వత ఉద్యోగులే కానీ, ప్రభుత్వ దృష్టిలో మాత్రం కాదు. చెప్పుకోవడానికి కరెంటు ఉద్యోగం కానీ వీరి జీవితం కన్నీళ్లు కష్టాలే. జీతం పెంచుడు దేవుడెరుగు కానీ, మా కష్టాలను చూసైనా కనికరించండయ్యా మహా ప్రభో అని వేడుకున్నా వినే నాయకుడు లేరు..ఇక పని విషయానికి వస్తే ఎంత చెప్పుకున్నా వీరి కష్టాలు తక్కువగానే అనిపిస్తాయి. ఇతర ప్రభుత్వ ఆఫీసుల్లో ఒకరి పని నలుగురు చేస్తుంటే, కరెంట్ ఆఫీసుల్లో మాత్రం ఐదుగురు చేయాల్సిన పనిని ఇద్దరు ముగ్గురే మోస్తున్నారు.సమాన అవకాశాలు లేవు. గత రెండేళ్లుగా రెగ్యులర్ అయిన వాళ్లకి, రెగ్యులర్ కాని వాళ్లకి 30శాతం నుంచి 60శాతం వరకు జీతాల్లో తేడా ఉంది. సాధారణంగా ఏడాదికి 300 షిఫ్టులు ఉండాలి.కానీ, వీరు 450 షిఫ్టులు చేస్తున్నారు. వారానికి సెలవులు కూడా లేకుండా, నిరంతరం పని ఒత్తిడిలోనే బతుకుతున్నారు. ఈ ఒత్తిడి ఎంతలా ఉందంటే తమ కుటుంబ సభ్యుల ‘చివరిచూపు’కి కూడా వెళ్లలేని పరిస్థితి, అంత్యక్రియలకు హాజరు కాలేని బాధ. మాటల్లో చెప్పలేం. ఇంకా చెప్పాలంటే ఆర్టిజన్ కార్మికులకి ఎలాంటి సర్వీస్ బెనిఫిట్స్ లేవు, గ్రాట్యుటీ అనే హక్కు కూడా లేదు. దాంతో రిటైర్ అయ్యాక కూడా బతుకుదెరువు కోసం మళ్లీ వృద్ధాప్యంలో అడ్డా కూలీలాగా తిరగాలే తప్ప వేరే గత్యంతరం లేదు.నిబంధనల ప్రకారం గ్రేడ్ మార్చితే ప్రభుత్వానికి నెలకు పదికోట్ల రూపాయల భారం పడుతుందని చెప్తున్నారు. కానీ, వారు అదనంగా ఏమీ అడగడం లేదు. ఇప్పుడు తీసుకుంటున్న జీతాలకే కరెంట్ పే స్కేల్‌కి తో రెగ్యులర్ పోస్టుల్లోకి తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించక పోవంతో కొన్నిరోజులుగా సమ్మెకు దిగారు. ఇదిఇలా ఉంటే, విధి నిర్వహణలోనే కార్మికులు ఎంతోమంది



ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు అంగవైకల్యం చెందుతున్నారు. అయినా వారికి సర్వీస్ బెనిఫిట్స్ లేవు, ఇటు బతుక్కుఎలాంటి గ్యారెంటీ లేదు.ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో కార్మికులు బతుకుతున్నారు.ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్నా, కనీస భరోసా కూడా లేకపోవడం బాధాకరం. ఆర్టిజన్ కార్మికుల్లో బిటెక్, డిప్లొమా,పీజీలు చేసినవాళ్లు ఉన్నారు.వారికి సరైన కేడర్ లేకున్నా, గౌరవం లేకున్నా పనిచేస్తున్నారు. ప్రభుత్వం సమాలోచన చేసి,వారిని గౌరవప్రదమైన పోస్టుల్లోకి తీసుకోవాలని కోరుతున్నారు కార్మికులు లకు ‘పాత’ సర్వీస్ రూల్స్ అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు కోరారు.

# ఎ.పి.యస్.సి.వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో డా.బి.ఆర్.అంబేడ్కర్ 135 వ జయంతి వేడుకలు...

**విజేత,భీమవరం :** ఎ.పి.యస్.సి.వెల్ఫేర్ అసోసియేషన్, భీమవరంశాఖ ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేడ్కర్ 135 వ జయంతి సందర్భం గా ఘనంగా నివాళులర్పించినట్లు అసోసి యేషన్ అధ్యక్షులు డా.ఎ.వీరయ్య తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు డా.బి.ఆర్అంబేడ్కర్ చౌక్ లో అంబేడ్కర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, నవ భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బి.ఆర్. అంబేడ్కర్ ఎంతో దార్శినికత గల నాయకుడనీ, ప్రపంచమేధావి అనీ, యావత్ భారతదేశం గర్వించ దగ్గ నాయకుడన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు మాట్లాడుతూ, ఈ దేశంలో ప్రతీ పౌరుడు జన్మించినప్పటినుండి చనిపోయే వరకూ ప్రతీ సమస్యకూ అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా పరిష్కారం చూపారన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఐ ఏ ఎస్ మాట్లాడుతూ, నవ భారత రాజ్యాంగ రచన కు నాయకత్వం వహించి, చక్కటి ప్రతిభతో తరతరాల స్తితిగతుల కనుగుణంగా యావత్ భారతావనికి దిశా నిర్దేశం చేశారన్నారు.అంతటి మహోను భావుడు ఎందరో బడుగు బలహీన వర్గాల భారత పౌరులకు ఆదర్శం గా నిలిచారన్నారు.మరో విశిష్ట అతిథిగా విచ్చేసిన రాజ్య సభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఎన్నో రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని, అంబేడ్కర్ రాజ్యాంగ స్పూర్తి వల్లే తనకు రాజ్య సభ సభ్యులు గా పదవి లభించింద న్నారు.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఉభయ గోదావరి జిల్లా ల ఉపాధ్యాయ యమ్ ఎల్ సి బి.గోపీ మూర్తి మాట్లాడుతూ, డా.బి.ఆర్. అంబేడ్కర్ కోట్లాది భారతీయుల గుండె చప్పుడు మరియు ప్రతీ పేద విద్యార్థికీ నిరంతర స్పూర్తి ప్రదాత అనీ, మహిళల హక్కుల కోసం తన పదవిని సైతం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్. అంబేడ్కర్ అనీ , రాజ్యాంగంలో ఎన్నో ఆర్టికల్స్, షెడ్యూల్స్ ఉన్నప్పటికీ, రిజర్వేషన్ అనే చిన్న విషయం పై రాజకీయాలు కేంద్రీకృతం అవ్వటం శోచనీయమన్నారు.భీమవరం ఆర్డీఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, డా.బి.ఆర్.అంబేడ్కర్ భరత జాతికి చేసిన సేవలు మరువ లేనివనీ, వారి జీవితాన్ని ప్రతీ పేద పౌరుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భీమవరం తహసీల్దార్ రావి రాంబాబు మాట్లాడుతూ యావత్ భారత దేశం గర్వించదగ్గ వ్యక్తిత్వం అంబేడ్కర్ ది అనీ, అంబేడ్కర్ ప్రతీ భారత పౌరుని జీవితంలో భాగస్వామి గా రాజ్యాంగ రూపంలో చిరంజీవి గా ఉన్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.రామ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, మాట్లాడుతూ, అంబేడ్కర్ సేవల ఫలాలు దేశం మొత్తం అనుభవిస్తుందన్నారు. ప్రముఖ సంఘ సేవకులు రంగ సాయి




మాట్లాడుతూ అంబేడ్కర్ జీవితాన్ని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని, భారత దేశ అభివృద్ధి కి కృషి చేయాలన్నారు.విద్యావేత్త మెడిది జాన్సన్ మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు గర్వించ దగ్గ మేధావిగా అంబేడ్కర్ ను గుర్తించడం దేశం గర్వించదగ్గ విషయం అన్నారు.తర్వాత, ఎ.పి. యస్.సి.వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో అంబేడ్కర్ చౌక్ నుండి అంబేడ్కర్ భవన్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని రాజ్య సభ సభ్యులు పాకా వెంకట సత్య నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి 135వ జయంతి వేడుకల సభ నిర్వహించారు. అనంతరం రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది .ఈ కార్య క్రమం లో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి యన్.వి. అరుణ కుమారి, మున్సిపల్ కమిషనర్ శ్రీ కె. రామచంద్ర రెడ్డి, తహసీల్దార్




రావి రాంబాబు, అసోసియేషన్ సెక్రెటరీ డా.యన్.విజయ కుమార్, సలహాదారులు ఎ.జయ రాజు, పి.రాజ బాబు, కోశాధికారి కె. సోమయ్య , ఉపాధ్యక్షులు యన్ . అశోక్ కుమార్, పి. అమూల్యా రావు, కార్యవర్గ సభ్యులు , డా యం.వి.యస్.ప్రసాద్, , కె.సోమయ్య, జి.రంగా రావు, కె.నాగ రాజు, యం.మహంకాళి, పి. ముసలయ్య, పినికె శ్రీనివాస రావు,డా.జయ జీవిత రాజు, యన్. రాజేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి న్యూటన్, బహుజన జె ఎ సి గౌరవ అధ్యక్షులు కె. స్టాన్లీ రాజు, రాష్ట్ర అధ్యక్షులు బి. రమేష్ బాబు, సోడదాసి గంగయ్య తదితరులు , వివిధ ప్రజా సంఘాల వారు పాల్గొని అంబేడ్కర్ కు ఘన నివాళులు అర్పించారు.ఎపి యస్. సి. వెల్ఫేర్ అసోసియేషన్,భీమవరం అధ్యక్షులు కెప్టెన్ “డా”ఎ.వీరయ్య తెలిపారు.

# శ్రీ సంఘమిత్ర విద్యాలయంలో వైభవంగా గ్రాడ్యుయేషన్ డే

### విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి: సినీ నటుడు మోల్లేటి బాలాజీ

**విజేత గోపాలపురం :** నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలోని శ్రీ సంఘమిత్ర విద్యాలయంలో గ్రాడ్యుయేషన్ డే (పట్టభద్రుల దినోత్సవం) వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించబడ్డాయి. పాఠశాల చైర్మన్ అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు మొల్లేటి బాలాజీ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మొల్లేటి బాలాజీ మాట్లాడుతూ.. చిన్నారులు బాల్యం నుంచే క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి కాలంలో కేవలం చదువు మాత్రమే కాకుండా, విద్యార్థులు తమలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికితీయాలని కోరారు. పట్టుదలతో శ్రమించి విద్యార్థులు తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ కార్యక్రమానికి మరొక ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ఫేమస్ డాక్టర్ గిటార్ రావు విచ్చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒక రూపాయికే గిటార్, ఫ్లూట్, వీణ, కీబోర్డ్ మొదలగు సంగీత శిక్షణ ఇస్తానని ఆయన తెలియజేశారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నెక్కంటి వెంకటేష్




స్వాగత ఉపన్యాసం చేస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధను వివరించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతికప్రదర్శనలు:**

గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య రూపకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అనంతరం చిన్నారులకు అతిథుల చేతుల






మీదుగా సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి అభినందించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకి ఒక వరం శ్రీ విద్యాంజలి జూనియర్ కళాశాల

**విద్యార్థులు ఉద్యోగం పొందుటకు కావలసిన స్కిల్స్ ను పెంపొందించడం మా బాధ్యత.**

**ఇబ్రహీంపట్నం కళాశాల ప్రిన్సిపాల్ అనిత కుమారి.**





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం గీతాంజలి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిత కుమారి మాట్లాడుతూ... అంబేద్కర్, పూలే సామాజిక కుల నిర్మూలన, విద్య ప్రాముఖ్యత, సమానత్వం కోసం కృషి చేశారని, అన్నగారిన వర్గాల అభివృద్ధి విద్యతోనే ఉన్నత స్థాయికి చేర్చుకోవచ్చు, సమాజంలో గౌరవం పొందవచ్చని అన్నారు. 2025-26 సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో అత్యుత్త మార్కులను పొంది తమ సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులను సన్మానించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మొదటి స్థానంలో యంజాల లహరిశ్రీ 983/1000, రెండవ స్థానంలో బొడ్డు అశ్విని 981/1000 మార్కులతో నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో మొదటి స్థానంలో రమావత్ శిరీష 481/500, ఇస్లావత్ పావని 481/500 రెండవ స్థానంలో కొత్త మధుప్రియ 477/500 476, 476, 475, 475, 472, 467, 466, 466, 465, 450 పైగా సుమారు 60 మంది విద్యార్థులు, 400 కి పైగా 120 మంది విద్యార్థులు సాధించారని అన్నారు. మా కళాశాలను 2012లో ఒకేషనల్ కోర్సులు కనుమరుగు అవుతున్న సమయంలో ఒకేషనల్ విద్య యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలియజేసి, సాంకేతిక విద్య ద్వారానే యువత ఉపాధి ఉద్యోగం సాధించవచ్చు అని తెలిసి ఒకేషనల్ విద్య అవునత్యాన్ని తెలిపి రాష్ట్రంలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తూ తమ శ్రీ విద్యాంజలి కళాశాలను ఆదర్శంగా తీసుకొని అనేక ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఒకేషనల్ కోర్సులు అన్ని పెట్టడం జరిగిందని, ప్రభుత్వం నోటిఫికేషన్ ల ద్వారా నింపబడుతున్న వెటర్నరీ అసిస్టెంట్, జూనియర్ లైన్మెన్, మెడికల్ ల్యాబ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, నర్సింగ్ సూపరిండెంట్లు, పోలీస్ కానిస్టేబుల్ గా, గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించారని ఇది మా కళాశాలకు గర్వకారణమని అన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే పేద మధ్యతరగతి సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయిలో చదివించే విద్యార్థులకు దీటుగా అత్యుత్తమ బోధనలతో మంచి మార్కులను సాధింప చేయడంలో తమ కళాశాల యజమాన్యం, ఉపాధ్యాయ బృందం అంకితభావంతో కూడిన బోధనను అందించారని హర్షం వ్యక్తం చేశారు.

# మహిళల హక్కులు రక్షించడం నారీ శక్తి అభియాన్ ముఖ్య ఉద్దేశం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహిళలను ఆర్థికంగా స్వతంత్రం చేయడం విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు పెంచడం మహిళల హక్కులు రక్షించడం నారీ శక్తి అభియాన్ ముఖ్య ఉద్దేశం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని నాందేవ్ వాడ శివాజీ చౌక్ నుంచి ఉమా మహేశ్వరాలయం వరకు నారీ శక్తి వందన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల పాత్ర కుటుంబం నుంచి దేశాభివృద్ధి వరకు కీలకం కానుందన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇది కేవలం ఒక పథకం కాదని, మహిళలను సమాన హక్కులతో సమాజంలో ముందుకు తీసుకెళ్లే మహత్తర ఉద్యమమని అన్నారు. నారీ శక్తి...దేశానికే శక్తి అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ళుగా అమలు చేయని మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని మోదీ చేస్తున్నారన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని, ఆ దిశగానే అడుగులు వేస్తున్నారని చెప్పారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకురాలు ఆదిలాబాద్ మాజీ జెడ్పీ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమంలో మహిళలు రాణిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలన్నారు. క్రీడల్లో, అంతరిక్షంలో, దేశ స్వతంత్రంలో, రాజకీయాల్లో మహిళల పాత్ర పెరుగుతుందని గుర్తు చేశారు. మొదటిసారి 1996లోనే మహిళా బిల్లు ప్రవేశపెట్టారని కానీ మోక్షం కలగలేదన్నారు. ప్రధాని మోదీ వల్ల సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ గొప్ప నిర్ణయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ జ్యోతి, విప్ న్యాలం సునీత, కార్పొరేటర్లు కల్పే అర్చన, వైష్ణవి, ఇప్పకాయల సుమిత్ర, కాంపల్లి మమత, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**మంత్రి పొన్నంకు ఘన స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ, జిల్లా అధికారులు**





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర రవాణా, బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అరైవ్ అలైవ్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నిజామాబాద్ నగర పర్యటనకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర రవాణా, బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో నిజామాబాద్ చేరుకున్న మంత్రిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో పాటు అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, ఇతర జిల్లా అధికారులు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి పోలీసు బందోబస్తు మధ్య కాన్వాయ్ ద్వారా మంత్రి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్దకు చేరుకున్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కోసం చేపట్టిన బైక్ ర్యాలీని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా వరకు చేరుకోగా, అక్కడ విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడ్డారు. జిల్లా అధికారులతో పాటు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు మానవహారంలో భాగస్వాములు అయ్యారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తామని, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. తద్వారా అనేక కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. ఎన్ని చట్టాలు నిబంధనలు అమలు చేసినా, ప్రజలలో మార్పు రానంత వరకు ప్రమాదాలను నిలువరించడం సాధ్యం కాదని అన్నారు. దీనిని గుర్తిస్తూ పోలీస్ రవాణా శాఖల ఆధ్వర్యంలో ప్రజలలో అవగాహన కల్పించడం కోసం అరైవ్ అలైవ్ పేరుతో ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. అన్ని వర్గాల వారు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రమాదాల నివారణకు తమవంతు దోహదపడాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులను తక్షణమే స్పందించి ఆసుపత్రికి తరలించాలని, అలా కృషి చేసిన వారిని రహ్ వీర్ కింద రూ. 25 వేల నగదు ప్రోత్సాహకం ప్రభుత్వం ద్వారా అందజేయబడుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తూ, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధీనంలో బౌరంపేట్ భూములు




**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట్ లోని సర్వే నంబర్ 166/1లో ఉన్న సుమారు 5 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిపై జరిగిన అక్రమ ఆక్రమణ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ భూమిని కొందరు అక్రమార్కులు తప్పుడు ఉత్తర్వుల ద్వారా సక్రమం చేసుకునే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.కలెక్టర్ సంబంధిత ప్రొసీడింగ్స్‌ను సమీక్షించి, గతంలో జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేస్తూ భూమిని తిరిగి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు దుండిగల్ ఎంఆర్ఓ రాజేశ్వర్ రెడ్డి తక్షణమే చర్యలు తీసుకుని, భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూమి అని సూచించే బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా ఆక్రమణలకు అడ్డుకట్ట వేశారు.ప్రభుత్వ భూముల రక్షణలో ఇది ఒక కీలక చర్యగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అక్రమ ఆక్రమణలపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగాలని ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**విజేత ,తరిగొప్పుల :** మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్,మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు పందుగ కనకయ్య, మాజీ ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి , జనగామ జిల్లా జనరల్ సెక్రెటరీ బృంగి శివకుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కలువ రాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జుల అరుణ్ రెడ్డి , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరవెల్లి పోచయ్య , ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకర యాదగిరి, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు శెట్టె సదయ్య , తరిగొప్పుల మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు భాష ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ నిత్యానందం, గోరంతల వీరన్న, మహిళా సంఘ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో ప్రాణాపాయ స్థితిలో వృద్ధుడు



**విజేత, ఇబ్రహీంపట్నం :-** వీధి కుక్కల దాడిలో గాయపడ్డ వృద్ధుడు ప్రాణపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరగూడ గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం మరోసారి ప్రమాదకర ఘటనకు దారితీసింది. గ్రామానికి చెందిన ఎన్ను జయపాల్ రెడ్డి (75) పై వీధి కుక్కలు దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండడంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, ఉదయం సమయంలో ఇంటి వద్ద ఉన్న జయపాల్ రెడ్డి పై ఒక్కసారిగా కుక్కల గుంపు దాడి చేయడంతో ఆయన కిందపడిపోయి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు స్పందించి ఆయనను ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయన పరిస్థితి ప్రమాదకరంగా ఉందని తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. వీధి కుక్కలు తరచూ గ్రామంలో తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న వీధి కుక్కల సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించేందుకు అధికారులు కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఈ ఘటనపై ఇప్పటికైనా అధికారులు స్పందించి, గ్రామంలో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# ఐ కె పీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రలు ప్రారంభం



**విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండలంలోని తొర్తి, నాగేంద్ర నగర్ గుమ్మిర్యాల్ ర్యాల, గ్రామ ల లో బుధవారం ఐ కె పీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తొర్తి గ్రామ సర్పంచ్ కౌడ భూమేశ్వర్ మాట్లాడుతూ రైతులు తమ పంటను తప్పనిసరిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎఫ్‌సీఐ కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని సూచించారు. బయట దళారులకు తక్కువ ధరలకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం తూకం, రవాణా సౌకర్యాలు కల్పించాలని . లారీలు సమయానికి అందుబాటులో ఉంచి ధాన్యం తరలింపులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఐ కె పీ సిబ్బంది ని కోరారు . అలాగే రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు త్వరితగతిన జరగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం' ఏ' గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు 2389 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని అన్నారు.రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తద్వారా ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఎమ్మార్వో మల్లయ్య రెవెన్యూ సిబ్బంది మహిళా సంఘ సభ్యులు,గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# మానవతా సంస్థ, భీమవరం శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**విజేత,భీమవరం :** మానవతా సంస్థ, భీమవరం శాఖ ఆధ్వర్యంలో భీమవరం, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పిఅద్నాన్ నయీమ్ అస్మి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండు వేసవిలో రద్దీప్రాంతమైన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎన్నో ఏళ్లుగా పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఈ మజ్జిగ చలివేంద్రం ఎంతో ఉపకరిస్తుందని, కార్యక్రమానికి సహకరిస్తున్న మానవతా సంస్థ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజు, ఎగ్జిక్యూటివ్ అల్లు శ్రీనివాస్ లు మాట్లాడుతూ వేసవి చివరి వరకు ప్రతిరోజు సంస్థ సభ్యుల సౌజన్యంతో మజ్జిగ ,మంచినీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం డిఎస్పిరఘువీర్ విష్ణు, వన్ టౌన్,ట్రాఫిక్ సిఐలు నాగరాజు, శ్రీనివాసరావు,ఎస్ ఐ కృష్ణాజి, సంస్థ కో. చైర్మన్ కారుమూరి బాబు, ఇందుకూరి ప్రసాదరాజు, చేకూరి ఝాన్సీ, గ్రంధి కుమార వెంకటేశ్వర వరప్రసాద్, వేగిరాజు శివరామరాజు, ఎస్.ఎస్.ఎన్రాజు, కలిగొట్ల గోపాల శర్మ,ఎస్.కెచాన్ బాషా, రామ్మోహనరావు, షేక్ ఖాసిం,బోనం పాండురంగారావు, జవ్వాది పద్మశ్రీ, ఇందుకూరి శివాజీ వర్మలు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవం ప్రారంభం

**బీజేపీ రాష్ట్ర నాయకులు బి కొండయ్య**



**విజేత కృష్ణ :** క్రిష్ణ మండల కేంద్రం క్షీరలింగేశ్వరా స్వామి దేవాలయం ప్రాంగణంలో క్రిష్ణ మాగనూర్ ఉమ్మడి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవం క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది అని ఫిట్ ఇండియా ఆరోగ్య వంతమైన భరతదేశ్యమే లక్ష్యంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోది ప్రతి పార్లమెంట్ స్థాయిలో మండల స్థాయి నుండి నియోజకవర్గం నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఈ క్రీడాలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమన్ని మన పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఎంతో ప్రతిష్టత్మాకంగా తీసుకుందని ఉమ్మడి మండలంలోని ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున యువత ఈ క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. ఖబడ్డీ, ఖో ఖో, క్రికెట్, వాలీబాల్, పోటీలు నిర్వహించి గెలుపొందిన జట్టుకు ప్రోత్సాహక బహుమతితో పాటు నియోజకవర్గం స్థాయికి పంపడం జరుగుతుంది అని వారు తెలిపారు

# నేడు ప్రజాపాలన ప్రగతిప్రణాళిక మండల స్థాయి సభ




**విజేత మామడ:** ప్రజా ప్రణాళిక ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్థానిక రైతువేదిక లో ఉదయం 10 గంటలకు గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుశీల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులతో మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు సకాలంలో హాజరు కావాలి అని ఎంపీడీఓ కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...

**సర్పంచ్ భూక్యా రవి నాయక్**



**విజేత,తరిగొప్పుల :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ సర్పంచ్ భూక్య రవి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని బొత్తల పర్రె, బొంతగట్టు నాగారం శివారులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వెంకటయ్య , జాలుబాయి తండా గ్రామ సర్పంచ్ సభావట్ అలుపతి నాయక్ , తరిగొప్పుల తహసిల్దార్ మోసిన్, ఏఈఓ అఖిల (ఇంచార్జ్) , గ్రామ కార్యదర్శి శశి భూషణ్ రెడ్డి , విఆర్వో తిరుపతి , వాసవి రైస్ మిల్ ఓనర్ సిద్దిరాజు ,మాజీ ఎంపిటిసి కుమార్, బొంతగట్టు నాగారం మాజీ సర్పంచ్ నాం బాలయ్య ,రైతులు, సెంటర్ ఇంచార్జి ముండావర్ తిరుపతి పాల్గొన్నారు.

# విద్యార్థినులకు రోడ్డు భద్రతపై అవగాహన

సిఐ వెంకట్ రాజా గౌడ్





**విజేత. రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ విద్యార్థినులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్ల దేశంలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, లక్షలాది మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, వేగ నియంత్రణ పాటించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులు

# ఉపాధి హామీ పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు

ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమహేశ్వరరావు



**విజేత గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం.నల్లజర్ల మండలం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-2025 ఆర్థిక సంవత్సరానికి పనులకు సంబందించి నిర్వహించిన సామాజిక తనిఖీ స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ నాగమహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనులకు మొత్తం 1523 పనులకు గాను వేతన రూపంలో రూ .9,28,40,247/- లు మెటిరియల్ రూపంలో రూ .4,57,86,030/- లు మొత్తం కలిపి రూ. 13,86,26,277/-లకు ఆడిట్ నిర్వహించి ప్రజా వేదిక నిర్వహించబడినది. దానిలో రూ. 3600/- లు రికవరీ సొమ్ము గా గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ డి ప్రసాద్ . డి వివో రత్న కుమారి . ఇన్చార్జ్ ఎంపీడీవో సుబ్బలక్ష్మి. ఏపీఓ త్రినాధ్. అ ఏపీవోలు టెక్నికల్ అసిస్టెంట్లు. ఎస్ఆర్పి డిఆర్పిలు ఫీల్డ్ అసిస్టెంట్లు . సిబ్బంది. మెట్లు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# అలియన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మరియు పెరుమాళ్ళ ట్రేడర్స్ దాతలు

సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు...



**విజేత,భీమవరం:** భీమవరం బస్టేషన్ లో వేసవిలో ప్రయాణం చేసే ప్రయాణికుల దాహార్తి తీర్చుట కొరకు పశ్చిమగోదావరి జిల్లా ప్రజా రవాణాధికారి సప్పా గిరిధర్ కుమార్ అధ్యక్షతన అలియన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మరియు పెరుమాళ్ళ ట్రేడర్స్ దాతలు సహకారంతో ఏపీఎస్ఆర్టీసీ నందు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఎస్.సూర్య ప్రకాశరావు ( రిటైర్డ్ ఇ.డి.ఆర్.టి. సి) అలయెన్స్క్లబ్మెంబర్ ,పి.ఎన్.వి.ఎం.సత్యనారాయణ మూర్తి ( రిటైర్డ్ ఆర్.టి.సి డిపో మేనేజర్ ) పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అలియన్స్ క్లబ్స్ ఇంటర్నే షనల్ దాతలు మరియు పెరుమాళ్ళ నాగ వెంకట సత్యనారాయణ పెరుమాళ్ళ ట్రేడర్స్ ( పుల్లయ్య సిమెంట్ కొట్టు ) సహకారంతో మజ్జిగ చలివేంద్రము ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. భీమవరం బస్టాండ్ నకు వచ్చు ప్రయాణికులు ఆర్.టి.సి వారు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రమును ప్రతీ రోజు ఉపయోగించుకోవలసినదిగా ప్రజా రవాణాధికారి ఎస్.గిరిధర్ కుమార్ తెలిపారు .

# ఘనంగా ఆరేపల్లి మహీర ప్రథమ జన్మ దినోత్సవ వేడుక



**విజేత, భీంగల్ :** భీంగల్ పట్టణ కేంద్రంలోని శ్రీరామ్ నగర్ నాలుగవ వీధిలో నివాసం ఉంటున్న భీంగల్ బల్దియా మొదటి వార్డ్ కౌన్సిలర్ ఆరేపల్లి శ్రీజ నాగేంద్రబాబు కుమార్తె చిరంజీవి ఆరేపల్లి మహీర ప్రథమ జన్మ దినోత్సవ వేడుకను బుధవారం యువజన కాంగ్రెస్ నాయకులు, అనుచరులు, మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.తొలుత ఇలవేల్పు,కులదైవం శ్రీ మార్కండేయునికి శ్రీజనాగేంద్రబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తి వెలిగించి కేకు కట్ చేశారు. మనవరాలు మహీరకు నానమ్మ తాతయ్య అక్షింతలు వేసి “శతమానం భవతి” అంటూ ఆశీర్వదించారు. మహీర తల్లిదండ్రులు ఆరేపల్లి శ్రీజ నాగేంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలతో తులతూగాలని త్రికరణశుద్ధిగా దీవించి, ఆశీర్వదించారు. పెద్దలందరూ ఆశీస్సులు తెలిపారు. పిల్లలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలో మహీర అన్నయ్య ఆరెపల్లి విహాన్ష్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేకు, మిఠాయిలను అందరికీ పంచిపెట్టారు. జన్మదిన వేడుకలో సుంకరి సౌమ్య సురేష్ దంపతులు, కత్రాజ్ లహరి శ్యామ్ దంపతులు, నిచ్చెం అఖిల మనోజ్ దంపతులు, నిచ్చెం రిషిత మహేష్ దంపతులు, పిల్లలు రిషిక, బిందుశ్రీ, రిహాన్ష్, శ్రీవల్లి, వేదాంత్, ఇరుగుపొరుగు వారు పాల్గొన్నారు.

# పశువైద్య శాఖ నిర్లక్ష్యంపై ఆంజనేయులు అనే రైతు ఆగ్రహం!

ఎక్స్పైరీ ముగిసిన సెలైన్ బాటిల్ అందజేత!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చెంది గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే పాడి రైతు తన ఫామ్ లో ఉన్న గేదలకు ఆరోగ్య సమస్య తలెత్తడంతో పాడి రైతు ఆంజనేయులు అత్యవసర సేవల కోసం 1962 పశు వైద్య సేవ నంబర్ కు కాల్ చేశారు. అందుకు స్పందించిన వైద్య సిబ్బంది ఫామ్ కు చేరుకొని గేదె పరిస్థితిని పరిశీలించి వెంటనే సెలైన్ బాటిల్ ఎక్కించాలని పశువైద్య సిబ్బంది సూచించారు. వారి సూచన మేరకు పశు వైద్య సిబ్బంది ఎక్స్పైరీ ముగిసిన సెలైన్ బాటిల్ అందజేయడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మా ఇంటిని కూలగొట్టారని ఏసిపి కి వినతి





**విజేత, ఇబ్రహీంపట్నం :-** సమాచారం ఇవ్వకుండా మా ఇంటిని కులగొట్టి నా ఆస్తిని దొంగలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసిపి రాజుకు బుధవారం ఫిర్యాదు చేసిన రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం అప్పరెడ్డిపల్లి కుర్మిద్ద సురేందర్ తండ్రి లెట్ సోమయ్య మాట్లాడుతూ... మేము ముగ్గురం అన్నదమ్ములం మా ఇండ్లు ఎవరి భాగాలు వారికి కేటాయించబడి ఉన్నాయి. మేము హైదరాబాదులో ఉంటాము కనుక నా భాగానికి వచ్చిన ఇంటిని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి నాకు ఎలాంటి సమాచారం అందించకుండా మా ఇంటి ముందు ఉన్న రేకులను కుర్మిద్ద పెద్ద ముత్యాలు, కుర్మిద్ద చిన్న ముత్యాలు, కుర్మిద్ద లక్ష్మమ్మ, కుర్మిద్ద శివ, కుర్మిద్ద వంశీ లు కలసి అక్రమంగా తొలగించారు. వీరందరిపై మాడుగుల పోలీస్ స్టేషన్ లో 27 మార్చి 2026 నాడు ఫిర్యాదు చేశాము. మాడుగుల ఎస్సై మమ్మల్ని పిలిపించి పోలీస్ స్టేషన్ లో వారికి బాండు పేపర్ పై వారికి అనుకూలంగా రాయించి నాతో బలవంతంగా సంతకం పెట్టించారు. మురుసటి రోజు నాకు సమాచారం ఇవ్వకుండా నా సంతకం లేకుండా కేసు రద్దు చేశారు. ఇప్పుడు వీరందరూ కలిసి నా ఇంటిని కూలగొట్టి నా ఇంట్లో ఉన్న 2 లక్షల రూపాయలు, 3 తులాల బంగారం దొంగలించారని, అంతకుముందు నా కుటుంబాన్ని వీరందరూ కలిసి కొట్టారని వీరందరిపై కేసు కూడా ఉందని ఈ విషయంపై నాకు న్యాయం చేయాలని ఏసిపి రాజు ని వేడుకున్నారు.

# బజార్ హత్నూర్ మండలంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** బజార్‌హత్నూర్ మండల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, మున్నూరుకాపు సంఘం సలహా సభ్యుడు మరియు ప్రస్తుత వార్డ్ మెంబర్ చట్ల విలాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో చట్ల విలాస్ పార్టీ కండువా కప్పుకుని అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను కూడా పోరాటంలో భాగమయ్యానని, అయితే తాను పనిచేసిన పార్టీలో సరైన గుర్తింపు, గౌరవం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో తక్కువగా చూడటం, అవకాశాలు ఇవ్వకపోవడం వంటి పరిస్థితుల వల్లే కాంగ్రెస్ వైపు మళ్లినట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు తనను ఆకర్షించాయని వెల్లడించారు. ఇదే కార్యక్రమంలో బాలన్‌పూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ నాయకుడు తులసీరామ్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి చేరికతో మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలు రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మున్నూరుకాపు మరియు ఆదివాసీ వర్గాల్లో కాంగ్రెస్ ప్రభావం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, మాజీ నెట్‌క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమన్న, నాయకులు విజేందర్, అరే పాండు, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నిర్మల్‌లో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ని చట్ల విలాస్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

నూతన కమిటీ అధ్యక్షునిగా ఆర్ దయాకర్





**విజేత గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అందరూ కలిసి స్థానిక పోచమ్మ ఆలయం వద్ద కమిటీ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ సమస్యలను పరిష్కరించ కోవడానికి కమిటీ అధ్యక్షులు, మెంబర్లు ఉండాలని నిర్ణయానికి వచ్చి కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. నిత్యం డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న దయాకర్ ని కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని లబ్ధిదారులు అన్నారు. ముఖ్యంగా ఇప్పుడున్న సమస్యలు పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్, లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడానికి దయాకర్ కృషి చేస్తాడని మాకు ఆ నమ్మకం ఉందని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యలు అన్నీ పరిష్కరించడానికి ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి సమస్యలను కమిటీ పరిష్కరిస్తుందని అన్నారు. నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు లబ్ధిదారులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్, లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వివరిస్తామని తెలిపారు.కమిటీ లో ఖాలేద్,సాయిరాం,బిక్షపతి, ప్రవీణ్, శివకుమార్,శ్యామ్, రాజశేఖర్,రాజు,నూరొద్దీన్, నాగుల శివ మెంబర్ లుగా నియమించుకోవడం జరిగిందని అన్నారు.

# చేబర్తి లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం - సర్పంచ్ ర్యాకం యాదగిరి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చెబర్తి గ్రామంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెస్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మానవసేవే మాధవసేవ అంటూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందులో భాగంగా మా గ్రామంలో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డ్ సభ్యులు, శ్యాంసుందర్, కనకయ్య, అనురాధ, నర్సింలు, ఆంజనేయులు డాక్టర్లు లయన్స్ క్లబ్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఎఫ్ఎంఈ స్కీమ్ ద్వారా నూతన ఫ్లోర్ మిల్ యూనిట్ ప్రారంభం



**విజేత గజ్వేల్ :** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం పీఎంఎఫ్ఎంఈ స్కీమ్ ద్వారా టిజిబి బ్యాంక్ నుండి మంజూరైన నిధులతో అయ్యప్ప సంఘం సభ్యురాలు కర్రోళ్ల కవిత నూతన ఫ్లోర్ మిల్ యూనిట్ గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,డిఆర్ డి ఏ ఏపీడి సుధీర్,ఐబి డీపీఎం ప్రభాస్,టిజిబి బ్యాంక్ మేనేజర్ మాతాజీ,ఏపీఎం యాదగిరిలతో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎంఎఫ్ఎంఈ స్కీమ్ ద్వారా 35శాతం సబ్సిడీతో చిన్న తరహా పరిశ్రమలను స్థాపించుకొని మహిళలు అని రంగాల్లో ముందుండాలని,మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ పద్మలత,వివోఏ సంతోష,వివోబి కవిత,వార్డ్ మెంబర్ కొండనోళ్ళ లక్ష్మి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మత్తులు చేసిన కార్ ఓనర్ యూనియన్



**విజేత.చెన్నూరు :** చెన్నూరు నుంచి మంచిర్యాల వెళ్లే ప్రధాన రహదారి పద్మనగర్ వద్ద మిషన్ భగీరథ పైపు లైన్ లికేజ్ అయ్యి రోడ్డు గుంతలు కావడంతో స్థానిక కార్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు స్వయంగా రంగంలోకి దిగి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు. రోడ్డు మరమ్మత్తులకు సహకరించిన చుట్టు పక్కల ఉన్న ప్రజలు తల ఇంత సహాయం చేశారు స్థానిక సీఐ బన్సీలాల్ చొరవతీసుకొని రెండు భారు గెట్లు పంపడం జరగింది ఈ సందర్భంగా సీఐ భన్సిలాల్ కు కార్ అసోసియేషన్ వాళ్లు కృతజ్ఞతలు తెలిపారు.

# పరశురాంపల్లి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయ పై శిక్షణ కార్యక్రమం



విజేత ,గణపురం : గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామ రైతు వేదికలో బుధవారం ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ సాగు)పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద నిర్వహించిన ఈ శిక్షణలో రైతులు, కృషి సఖులు,గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐలయ్య , షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మణికుమార్, పరశురాంపల్లి గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య పరశురాం పల్లి ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ,కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ లు కట్కూరి స్వప్న ,ఉడుత రజిత ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ కట్కూరి తిరుపతి రెడ్డి మాజీ ఉప సర్పంచ్ ఉడుత రవీందర్ , వ్యవసాయ విస్తరణ అధికారి ఏనుగుల అమూల్య పాల్గొని రైతులకు వివిధ అంశాలపై మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా అధికారులుమాట్లాడుతూ,వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడం,పంటల నాణ్యత దెబ్బతినడం, రైతుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయ నివివరించారు. ఈసమస్యలను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని పేర్కొంటూ, రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని సూచించారు.శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను సవివరంగా వివరించారు.ఈ పద్ధతులు పంటలను పురుగుల నుండి రక్షించడంతో పాటు నేలలో సూక్ష్మజీవుల పెరుగుదలకు దోహదపడతాయని,దీని ద్వారా పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు.తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాలు పొందే విధంగా ప్రకృతి వ్యవసాయం రైతులకు ఉపయుక్తమని స్పష్టం చేశారు.కృషి సఖులకు ప్రత్యేక సూచనలు అందిస్తూ, గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో వారు ముఖ్య పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. రైతులు పరస్పరం అనుభవాలు పంచుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్‌లో కరపత్రం, టోపీ, నోట్‌ప్యాడ్, పెన్, గుర్తింపు కార్డు, క్యాలెండర్, జ్యూట్ బ్యాగ్ ఉన్నాయి. ఈ కిట్లు రైతులకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యపై మల్లారెడ్డి కాలేజీలో ఏబీవీపీ ధూంధాం




అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- మేడ్చల్ జిల్లా మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజీలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూనారు ఈ గేట్ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ నాయకుడు జీవన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 వేల విద్యాసంస్థల్లో ఏబీవీపీ గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా సుమారు రూ.10 వేల కోట్లకు పైగా స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో 22 లక్షల నుండి 25 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు.కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ సమస్యపై కోర్టును ఆశ్రయించగా, ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వలేకపోయిందని, తద్వారా కోర్టు 2026-27 విద్యాసంవత్సరం నుండి విద్యార్థుల నుండే నేరుగా ఫీజులు వసూలు చేసుకోవాలని సూచించిందని తెలిపారు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఏబీవీపీ పేర్కొంది.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు ప్రజల్లో తిరగలేని పరిస్థితి తీసుకువస్తామని ఏబీవీపీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నాగేష్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ మృత్యుంజయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆశిష్, మైసమ్మగూడ నగర కార్యదర్శి శివ, సంయుక్త కార్యదర్శి సన్నీ, రోహిత్, కార్యకర్తలు అశ్వంత్, మనీ తదితరులు పాల్గొన్నారు.

# నీకు దమ్ము ఉంటే శుక్రవారం ఫార్మసిటీకి రావాలి

మా నాయకుడిపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు చూపెట్టాలి.


బిఆర్ఎస్ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి.





విజేత, ఇబ్రహీంపట్నం :- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, చిల్లర మాటలు మాట్లాడి ఎమ్మెల్యే స్థాయిని దిగజార్చడం సరైన పద్ధతి కాదని అన్నారు. గడిచిన 18 సంవత్సరాల నుండి ఇదే పద్ధతిలో మాట్లాడుతున్నారని, ఫార్మాసిటీ రైతుల వద్ద 5 ఎకరాలు తీసుకొని మూడు ఎకరాలకు మాత్రమే డబ్బులు చెల్లించారని మంచి రెడ్డి కిషన్ రెడ్డి పై, మా పార్టీపై అసత్యపు మాటలు మాట్లాడుతూ దూషించడం పద్ధతేనా అని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న మేము నువ్వు చేసే అభివృద్ధి పనులపై ప్రశ్నించే అధికారం మాకు ఉందని అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వాసుపత్రిని నేను అభివృద్ధి చేస్తున్నాను అని పదేపదే చెప్తున్నావు జీవో నెంబర్ 554, 20/09/2023 నాడు 37 కోట్ల 50 లక్షలు మా ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా రామోజీరావు తన ఫౌండేషన్ నుంచి 3 కోట్లు ఇచ్చారు. జీవో నెంబర్ 510, 29/07/2022 నాడు మున్సిపల్ హెచ్ ఆర్ డి సి నుండి 104 కోట్లు నిధులు మా ప్రభుత్వం తీసుకువచ్చింది అన్నారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం చెరువు కట్ట అభివృద్ధి కోసం 18 కోట్ల 34 లక్షలు కు జీవోలు తీసుకొస్తే నేడు నేను అభివృద్ధి చేస్తున్నాను అని చెప్పుకుంటున్నావు నీవు నిజంగా అభివృద్ధి చేసినట్లయితే నీవు చేసిన అభివృద్ధికి జీవో కాపీలు తీసుకొని రావాలన్నారు. తొర్రూరు గ్రామంలో 2007లో దళిత రైతుల భూములను పిఓటి క్రింద లాక్కున్నావని, కుక్క మొరుగుడు మొరుగుతే పద్ధతి కాదని మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ... నీ ముఖ్యమంత్రి దగ్గర నీకు సంబంధించిన అవినీతి ఫైల్ ఉంది అవును కాదో బహిరంగంగా తెలపాలన్నారు. మునగనూరులో 12 ఎకరాల ప్రభుత్వ భూమిలో గుడి కట్టుకుంటూ కేవలం మీ ఇంటి సభ్యులతో ట్రస్టు ఏర్పాటు ఎలా చేస్తారన్నారు. నిజంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చేసే నాయకుడివైతే ఓటమిపై సమీక్షించుకోవాలి కానీ ఇలా ఎదురు మాట్లాడుతూ... ప్రతిపక్ష నాయకుడిపై నోరు పాడేసుకుంటే పోయేది నీ పరువే అన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే శుక్రవారం ఫార్మాసిటీ మేడిపల్లి కి రావాలని అన్నారు. యాచారం మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం కి ఇప్పటివరకు ఎంతోమంది ఎమ్మెల్యేగా పనిచేశారు కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అభివృద్ధిపై ప్రశ్నిస్తే నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. మా నాయకుడిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, చీరాల రమేష్, జెర్కోని రాజు, నిట్టు జగదీష్, పాత్య భాష, క్యామ శంకర్, మంద సురేష్, ఏనుగు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఏపీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు హవా









College topper 1st G.Revanth Kumar Naidu 1 MPC: 416/470 (88%)

College 2nd M.Gagan Kumar Reddy 1 MPC : 404/470 (86%)

College 3rd K.Kiran Kumar Reddy 1 CEC: 423/500(85%)

విజేత రామసముద్రం : మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని ఏ పి మోడల్ కళాశాల విద్య అభ్యసించిన విద్యార్థులకు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఏపీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు హవా ఇంటర్ మొదటి సంవత్సరం ఎల్ మేఘన 488-500 సి ఇ సి కె సౌజన్య 480-500ఎం పి సి హేమశ్రీ 458-490 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ రెండవ సంవత్సరం పి. గీతా ఎం పి సి 959/1000ఎ. జ్ఞానశ్రీ ఎం పి సి 957/1000,పి. పల్లవి 955/1000ఎం పి సి విద్యార్థులు మంచి మార్కులు సాధించి, పాఠశాలకి, కళాశాలకి, తల్లిదండ్రులకి గౌరవాన్ని దక్కించారు. గతంలో పాఠశాల స్థాయిలో మా ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో ఈ విజయం సాధించామని మరిన్ని విజయాలు సాధిస్తామని విద్యార్థులు ఆత్మవిశ్వాసం ప్రకటించారు.ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు ఉపాధ్యాయులు అభినందించారు, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన పాఠశాలలో చదివి మంచి మార్కుల తో ఫలితాలు సాధించిన విద్యా ర్థులకు అభినందనలు తెలుపుతున్న మున్ముందు మంచి ర్యాంకులతో భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటున్నానన్నారు.

# ఆర్య వైశ్య సంఘం అభివృద్ధికి, సభ్యుల అభ్యున్నతికి కృషి చేయాలి



సంఘం జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్









విజేత,తరిగొప్పుల : ఆర్య వైశ్య సంఘం అభివృద్ధికి, సభ్యుల అభ్యున్నతికి కృషి చేయాలనీ సంఘం జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అన్నారు. తరిగొప్పుల మండల ఆర్యవైశ్య మహాసభ, మండల మహిళా విభాగం ,తరిగొప్పుల గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో నీ ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు . ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా బెజుగం లక్ష్మీనారాయణ , ప్రధాన కార్యదర్శిగా గోలి సతీష్, కోశాధికారిగా నాగబండి శివశంకర్ కమిటీ సభ్యులను జిల్లా అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు. మహిళా విభాగం అధ్యక్షురాలిగా మాశెట్టి మాధవి, ప్రధాన కార్యదర్శిగా బెజుగం సంధ్యారాణి, కోశాధికారిగా జిడిగం వల్లరి, గ్రామ శాఖ అధ్యక్షులుగా మాశెట్టి వేణుగోపాల్ ,ప్రధాన కార్యదర్శిగా జిడిగం శ్రీనివాస్, కోశాధికారిగా జిడిగం సుధాకర్ ప్రమాణ స్వీకారం చేశారు .ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు , జిల్లా కోశాధికారి బెజగం బిక్షపతి , జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధంశెట్టి వరుధిని, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనుజ , రీజినల్ చైర్మన్ సరాబు ఆంజనేయులు, పడకండి రవీందర్ , జోన్ చైర్మన్ మాశెట్టి వేణుగోపాల్, జిడిగం భిక్షపతి మండల ప్రముఖులు రామిని సత్తయ్య, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, జిడిగం సుధాకర్, కౌడ మల్లికార్జున్, జిడిగం కనుకయ్య ,నాగబండి రామ రాజేశం , బెజగం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ విజేతలకు ఒక ప్రేరణాత్మక సందేశం....





విజేత,భీమవరం: వెస్ట్ బెర్రీ పాఠశాలలో 8,9,11 తరగ తుల విద్యార్థులకు ఒక అసాధారణ పర్యటన గురించి పరిచయం చేశాము పరిమితులు అనేవి కేవలం మన మనసులోనే ఉంటాయని నిరూపించిన ఒక యువ విజేత కథ.అన్మిష వర్మ అంతర్జాతీయ పర్వతారోహ కుడుగా పేరుపొంది వరల్డ్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ గా ఎదగడం మనం గర్వించదగిన విషయం.ప్రపంచంలోని అత్యంత కఠినమైన పర్వతాలను అధిరోహించడం వెనుక ఆయన క్రమశిక్షణ,ధైర్యం,మరియు అచంచల మైన పట్టుదలె ఆయన విజయానికి పునాదులని చెప్పవచ్చు.ఆయన అత్యంత ఎత్తులను అధిరోహించి, ప్రాణాపాయసవాళ్లను ఎదుర్కొని, రికార్డులను మాత్రమే కాదు --- ఇతరులు తమపై పెట్టుకున్న నమ్మకం పెంచుకునేలా వారిని ప్రేరేపించడానికి నిరంతరం సరిహద్దులను దాటుతున్నారు.భారతీయులమైన మనందరం ఇలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.ఆయన మా పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు తమ గొప్ప సందేశాన్ని ఇవ్వడం మా అదృష్టం..ఎంతటి గొప్ప విజయమైనా మన పరిధి దాటి ఒక చిన్న అడుగు వేయడం తోనే ప్రారంభమౌతుంది అనడంలో సందేహం లేదు అని ఆయన మాటల ద్వారా విద్యార్థులు గ్రహించారు. ఇంతటి అపూర్వ అవకాశం కలిగించి మా విద్యార్థులకు చక్కని సందేశాన్ని అందించిన వర్మ కి మా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

# ఆర్యవైశ్య కమ్యూనిటీ భవనంలో ఘనంగా హోమాలు, కళాశారాధన పూజకార్యాక్రమాలు








విజేత రామసముద్రం :రామసముద్రం మండల కేంద్రంలోని బజారు వీధిలో నూతనంగా నిర్మించిన ఆర్య వైశ్యకమ్యూనిటీ భవనంలో బుధవారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఉదయం కమ్యూనిటీ భవనంలో పచ్చని తోరణాలు పలురకాల పుష్పాలతో అలంకరణ చేసి పూజాకార్యక్రమాన్ని వేద పండితులు కులశేఖర్ బటర్ అర్చకుల బృందం అనిల్ స్వామి, శ్రీనివాస్ ఆచార్ లు ఉదయం మహాగణపతి హోమం,నవగ్రహదోష నివారణ మహాచండి యజ్ఞం, కళశారాధన గణపతి హోమాలు ఘనంగా జరిపించారు.ఈ వేడుకల్లో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.వేదపండితులు కులశేఖర్ స్వామి వారు మాట్లాడుతూ ఈ మహా గణపతి హోమం, చండీ మహా యజ్ఞం సంకల్పించడానికి కారణం లోక కళ్యాణార్థం, ప్రజలు కుటుంబాల సౌఖ్యం, సంవృద్ధి సుఖం, సకలజీవుల సౌలభ్యం, కొరకు చేస్తున్న మహాయజ్ఞం అని అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్నా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు అర్చకులు ఆశీర్వాదములతో దీవించి తీర్థప్రసాధాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఆర్య వైశ్య అధ్యక్షులు నరసింహులు శెట్టి, గౌరవ అధ్యక్షులు గబ్బురి సుదర్శన్ బాబు, ఆర్యవైశ్య యువజన సంఘం మహిళమండలి అధ్యక్షురా లు డి. సుబ్బలక్ష్మి, సభ్యులు,ఆర్య వైశ్య యువజన అధ్యక్షులు జై కుమార్, యువజన సభ్యులు శ్రీనివాస్ జ్యులరీష్ శ్రీనివాసులు శెట్టి, లక్ష్మీకాంతరాజు(చిన్ని) గబ్బురిబదిరీనాథ్,భాస్కర్ గౌడ్, కోలా హరినాథ్ రెడ్డి కొండూరు కృష్ణా రెడ్డి గబ్బురి మధుసూదన్,హార్డ్ వేర్ రమేష్, సురేష్,మధు సుబ్రహ్మణ్యం గణపతి, పుంగనూరు ఆర్యవైశ్య వైస్ ప్రెసిడెంట్ రెడ్డి భాస్కర్, పుంగనూరు ఆర్య వైశ్య కమిటీ సభ్యులు గాజుల సుబ్రహ్మణ్యం, మాకం సుబ్రహ్మణ్యం శెట్టి, దినేష్ శెట్టి, అయ్యప్ప, మణికంఠ,వెంకటేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికోసం ఆర్యవైశ్య కుటుంబ సభ్యులుచే అన్న దానవితరణ చేశారు.

# సాహితీ శిఖరం, మేరునగధీరం



తెలంగాణ మట్టిలో ప్రభవించిన అమూల్య రత్నం ఎస్వీ రామారావు. తన కలంతో, గళంతో గర్జించి తన అస్తిత్వాన్ని సాహిత్య లోకానికి చాటారు. సంస్థానాల ఖిల్లా అయిన పాలమూరు జిల్లాలోని శ్రీరంగాపురంలో జన్మించిన ఆయన వనపర్తి, హైదరాబాద్‌లలో విద్య నభ్యసించారు. ఉస్మానియా వర్సిటీలో ఆచార్యులుగా, శాఖాధిపతిగా, పాఠ్యప్రణాళికా విభాగపు అధ్యక్షులుగా, ఉత్తమ అధ్యాపకులుగా, పరిశోధకులుగా, విశిష్ట విమర్శకులుగా, తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలు చేశారు. అంతేకాదు, విమర్శనా విన్యాసంతో తన విశ్వరూపాన్ని ప్రదర్శించిన ప్రతిభా పరుసవేది ఆయన.నడిగడ్డ పులిబిడ్డ అయిన సురవరం ప్రతాపరెడ్డి స్ఫూర్తితో తెలంగాణ కవితాశక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అపరచాణక్యుడు రామారావు. గడియారం రామకృష్ణ శర్మ గాంభీర్యాన్ని, విద్వత్ గద్వాల కవుల వైదుష్యాన్ని కూలంకషంగా గర్భీకరించుకున్న సుప్త చైతన్య విమర్శనా సూర్యుడై తెలుగు నేలను పులకింపజేశారు. ఆకారంలో వామనుడైనా విద్వత్తులో త్రివిక్రమార్కుడిగా విజృంభించి తెలంగాణ సాహిత్య శక్తిని బలంగా, సోదాహరణంగా ఆధారాలతో నిరూపించిన పరిశోధనా పారంగతుడు. సాహిత్య విద్యార్థులు సాధారణంగా కవిత్వం వైపు పరుగులు తీస్తుంటే రామారావు మాత్రం విమర్శ వైపు తన దృష్టిని సారించడం ఆయన వ్యక్తిత్వ వైవిధ్యానికి ప్రబల నిదర్శనం. తెలుగు సాహిత్యాభిమానంతో నిరంతరం సాహిత్య అధ్యయనం చేస్తూ పదిహేనేండ్ల వయస్సు నుంచే రామారావు తన రచనా ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. విరివిగా వ్యాసాలు రాస్తూనే, సినిమా విమర్శకులుగా తెలుగు, హిందీ సినిమాలకు చక్కటి సమీక్షలనందించారు. 'అన్వీక్షణం', 'సమవీక్షణం', 'అభివీక్షణం' పేరిట మూడు విశిష్ట వ్యాస సంపుటాలను తెలుగు సాహితీ లోకానికి అందించారు. ఈ వ్యాసాలన్నీ వివిధ సందర్భాలలో సాహిత్యానికి సంబంధించిన విభిన్న అంశాలపై అతనికి గల ప్రతిభా పాటవాలకు అద్దం పడుతున్నాయి. పక్షపాత బుద్ధితో, స్వార్థ చింతనతో తెలంగాణ కవులను కవిత్వాన్ని నిరాదరణకు గురిచేసిన సాహిత్య పరిశోధకుల ప్రాంతీయ వివక్ష వల్ల సిసలైన తెలంగాణ కవితా వైభవ ప్రభావాలు మరుగునపడ్డాయి. అలా మరుగునపడిన మాణిక్యాలను వెలికితీసిన విద్వాంసుడు ఎస్వీ. స్వాభిమానంతో, నిష్పక్షపాత బుద్ధితో తెలంగాణ సాహిత్య విద్వత్తును దేశానికి నిర్మొహమాటంగా ఎలుగెత్తి చాటి తెలంగాణ కవితా కోహినూరు వజ్రాలను పదునుపెట్టి పట్టాభిషేకం చేయించిన ప్రతిభావంతుడు. విశ్వవిద్యాలయంలో విద్యాబోధన సాగిస్తూ, పరిశోధకులకు మార్గదర్శనం చేస్తూనే కవులకు జరుగుతున్న అన్యాయానికి అంతర్మథనం చెంది తర్కబద్ధమైన నిశిత పరిశీలనా దృష్టితో తెలంగాణ సాహిత్య శక్తిని నిర్దిష్టమైన ఆధారాలతో సాహిత్య చరిత్రకు అంకురార్పణ చేశారు. జంట కవులమని వీరంగం తొక్కుతూ, తమను ఎదిరించే కవులే లేరని అహంభావంతో రెచ్చిపోయిన తిరుపతి వేంకటకవులు విద్వత్ గద్వాల సంస్థానానికి చేరి బుక్కపట్నం బాల సరస్వతి చేతిలో శృంగభంగం పొందిన ఉదంతం సాహిత్య లోకానికి సుపరిచితమే. తిరుపతి వేంకటకవుల నెదిరించగలిగిన విద్వాంసుల పుట్టినిల్లయిన గద్వాల ఘనచరిత్ర తెలుగు సాహిత్య చరిత్రలో సువర్ణాధ్యాయం వంటిది. ఆశు కవితా చక్రవర్తులు, అష్టభాషా నిష్ణాతులు, చిత్ర బంధశ్లేష కవితా పారంగతులను పోషించిన గద్వాల సాహిత్య ఘనకీర్తి మకుటాయమానమై విరాజిల్లినది. 'భైరవ తంత్రం' అనే తొలి సంస్కృత గ్రంథాన్ని రాసిన మంథాన భైరవుడు పాలమూరు వాసి అని లోకానికి చాటిన రామారావు అభినందనీయులు. సింహగిరి వచనాలు రాసిన కృష్ణమాచార్యులు పాలమూరు జిల్లావాసి అని తెలియజేయడం రామారావు పారదర్శక పరిశీలనకు సప్రమాణమైన ఉదాహరణ.

# రూ.598 కోట్లు.. ఇస్త్రీ చేసుకునే వ్యక్తికి ఐటీ నోటీసులు! అసలు మ్యాటర్ ఏంటంటే..?



రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి వెలుగులోకి వచ్చిన ఓ షాకింగ్ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సాధారణ ఇస్త్రీ మనిషి జితేంద్ర కుమార్‌కు రూ.598 కోట్ల లావాదేవీలపై ఐటీ నోటీసు వచ్చింది. రెండేళ్ల క్రితం పోయిన తన పాన్ కార్డును దుర్వినియోగం చేసి ఎవరో జీఎస్టీ రిజిస్ట్రేషన్ ద్వారా మోసం చేశారని తేలింది. రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి వెలుగులోకి వచ్చిన ఒక ఆశ్చర్యకర ఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా బట్టలు ఇస్త్రీ చేసి జీవనం సాగించే జితేంద్ర కుమార్ అనే వ్యక్తి పేరుతో రూ.598 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించి ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేయడం తీవ్ర సంచలనం రేపింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో వైరల్ అయిన వీడియో ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఏచీవఙరాశ్రీ్రవఎత్రు×చీణ చేసిన పోస్టు ద్వారా ఈ కేసు ప్రజల దృష్టిని ఆకర్షించింది. వీడియోలో జితేంద్ర తన పరిస్థితిని వివరిస్తూ, తనకు ఎలాంటి భారీ వ్యాపారాలు లేదా లావాదేవీలతో సంబంధం లేదని స్పష్టం చేశాడు. తన పాన్ కార్డు రెండేళ్ల క్రితం పోయిందని, అదే సమయంలో ఎవరో అతని వివరాలను దుర్వినియోగం చేసి జీఎస్టీ రిజిస్ట్రేషన్ తీసుకుని సూరత్ లో ఒక సంస్థ ప్రారంభించినట్లు విచారణలో తేలింది. ఈ అక్రమ వ్యవహారాల వల్లే అతని పేరుతో కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఆదాయపు పన్ను శాఖ ఈ విషయంపై షో-కాజ్ నోటీసు జారీ చేయగా, సంబంధిత బ్యాంకు మేనేజర్‌కూ నోటీసులు పంపినట్లు సమాచారం. జితేంద్ర మాత్రం తాను అమాయకుడినని, గత కొన్ని రోజులుగా పోలీస్ స్టేషన్లు, న్యాయవాదుల వద్ద తిరుగుతున్నానని వేదన వ్యక్తం చేశాడు. ఈ ఒత్తిడితో పని కూడా చేయలేకపోతున్నాను అని అతను తెలిపాడు. జితేంద్ర తరఫు న్యాయవాది రాకేష్ థాడా గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. కేసులో పాలి కి చెందిన ఒక వ్యాపారవేత్త పాత్రపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటన బయటపడిన తర్వాత నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. OTP\T, KYC ప్రక్రియలు ఎలా దాటేశారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ ప్రజల వ్యక్తిగత వివరాలు ఎంత సులభంగా దుర్వినియోగం అవుతున్నాయో ఈ ఘటన మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ సంఘటన పాన్ కార్డు భద్రత, డిజిటల్ ఫ్రాడ్‌లపై అప్రమత్తత అవసరాన్ని స్పష్టంగా సూచిస్తోంది.

# రైతులకు కేంద్రం సూపర్ గుడ్‌న్యూస్.. ఏడాదికి రూ.20 లక్షల సంపాదించే ఛాన్స్.. ఎలా అంటే?





దేశంలోని అన్నదాతలకు కేంద్ర మరో శుభవార్త చెప్పబోతుంది. రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు పీఎం కుసుమ్ రెండో విడతను ప్రారంభించేందుకు సిద్ధమైంది. త్వరలోనే ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్టు కేంద్ర ప్రకటించింది. ఈ పథకం ద్వారా రైతులు ఏడాదికి రూ.20లక్షల వరకు ఆదాయం పొందవచ్చని చెబుతోంది అదెలానో తెలుసుకుందాం పదండి. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు, వారి ఆధాయాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఎప్పికప్పుడూ సరికొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగానే పీఎం కిసాన్‌ను, పీఎం కుసుమ్ అనే రెండు పథకాలను ప్రభుత్వం తీసుకొచ్చింది. పీఎం కిసాన్ కింద రైతులకు ఏడాదిలో రెండు సార్లు పెట్టుబడి సాయాన్ని అందిస్తోంది. అలాగే పీఎం కుసుమ్ కింద పంట సాగు చేయని భూముల్లో విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం రుణాలు అందిస్తోంది. తద్వారా 25 ఏళ్ల పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాన్ని కల్పిస్తోంది. అయితే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా హారిత ఇంధనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా మరో నిర్ణయం తీసుకంది. పీఎం కుసుమ్ 2.0ను కూడా ప్రారంభించనున్నట్టు ఇందన మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అలాగే పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద దేశ వ్యాప్తంగా కోటి ఇళ్లకు ఉచితంగా సౌర విద్యుత్తును అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశంమని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 2.7 మిలియన్ల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేశామని.. ప్రస్తుతం ప్రతిరోజూ 11 వేల నుంచి 12 వేల ఇళ్లపై రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ఇన్ స్టాల్ చేస్తున్నామన్నారు. వచ్చే నెల నాటికి ఈ సంఖ్యను రోజుకు 15-16 వేలకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

### రైతుల ఆదాయానికి బాటలు.. ఏడాది 20లక్షల ఆదాయం

అయితే ప్రభుత్వం తీసుకొచ్చి ఈ కొత్త పథకం ద్వారా రైతులు తమ ఆదాయాన్ని మరింత పెంచుకొవచ్చు. సాగుకు పనికిరాని బంజరు భూములు ఉన్న రైతులకు ఈ పథకం ఒక వరప్రసాదం వంటిది. దీని ద్వారా రైతులు విద్యుత్ ఉత్పత్తిదారులుగా మారి లక్షల్లో సంపాదించవచ్చు.

### సాగు చేయని భూమిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు

ఒక రైతు తన సాగు చేయని భూమిలో 0.5 మెగావాట్ల నుంచి 2 మెగావాట్ల వరకు సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే 0.5 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడానికి సుమారు రూ.1.50 కోట్ల వరకు ఖర్చవుతుంది. అయితే ఇందులో సుమారు 70 శాతం నిధులను రైతులకు బ్యాంకులు రుణంగా అందజేస్తాయి. మిగతా పెట్టుబడిని రైతులు పెట్టుకోవాల్సి ఉంటుంది.

### ఏడాది ఉత్పత్తి, రైతు సంపాదన

ఈ సోలార్ ప్లాంట్ నుంచి ఏడాదికి సుమారు 7.5 లక్షల నుంచి 8 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఉత్పత్తి చేసిన విద్యుత్తును ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థలే నేరుగా కొనుగోలు చేస్తాయి. అయితే యూనిట్‌కు రూ.3.13 ధర చొప్పున లెక్కిస్తే, ఏడాదికి రూ.22 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు రైతులకు ఆదాయం వస్తుంది. రైతులు బ్యాంక్ నుంచి తీసుకున్న లోన్ జువీ× , నిర్వహణ ఖర్చులు పోగా రైతుకు నికరంగా వారికి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు లాభం మిగిలే అవకాశం ఉంది.

### రైతులకు మరో బినిఫిట్

అయితే ఈ పథంలో ఉన్న మరో బెనిఫిట్ ఏమిటంటే ఒకే రైతుకు పెట్టుబడి కష్టమైతే, రైతు సంఘాలు లేదా గ్రూపులుగా ఏర్పడి కూడా ఈ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చు. పంటలు పండించకుండా ఊరికే భూములను బీడు పెట్టే బదులు ఇలా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం వల్ల రైతులు శాశ్వత ఆదాయం పొందవచ్చు.

# 1.5 టన్ ఏసీని రోజూ 8 గంటలు వాడితే కరెంటు బిల్లు ఎంత వస్తుంది.?











1.5 టన్ ఏసీని రోజూ 8 గంటలు వాడితే ఎంత కరెంటు బిల్లు వస్తుందో తెలుసుకోండి. కొత్త 4.5-5 స్టార్ ఇన్వర్టర్ ఏసీలు రోజుకు 4-5 యూనిట్లు వినియోగిస్తే, పాత ఏసీలు రోజుకు 20 యూనిట్ల వరకు వాడతాయి. నెలవారీ వినియోగం, బిల్లుపై దీని ప్రభావం ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా.

వేసవి తాపం నుంచి ఉపశమనం పొందడానికి ఏసీ వాడకం అనివార్యమైనప్పటికీ, విద్యుత్ బిల్లుల లెక్కలు తెలుసుకోవడం ప్రతి వినియోగదారునికి అవసరం. ముఖ్యంగా 1.5 టన్ ఏసీని రోజుకు 8 గంటల పాటు వాడితే అయ్యే ఖర్చు.. కొత్త, పాత టెక్నాలజీల మధ్య ఉన్న వ్యత్యాసాల గురించి ఇక్కడ తెలుసుకోండి.

**1 / 5**

గది పరిమాణాన్ని బట్టి ఏసీని ఎంచుకోవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఇన్వర్టర్ టెక్నాలజీ, 5-స్టార్ రేటింగ్ ఉన్న ఏసీలు విద్యుత్ ఆదా చేయడంలో మెరుగ్గా పనిచేస్తాయి. ఉదాహరణకు, ఒక ఆధునిక 1.5 టన్ ఇన్వర్టర్ ఏసీని రోజుకు 8 గంటలు వాడితే, అది సగటున రోజుకు 3 నుంచి 5 యూనిట్ల విద్యుత్తును మాత్రమే వినియోగిస్తుంది. ఇన్వర్టర్ ఏసీలు గది చల్లబడిన తర్వాత తక్కువ శక్తితో పనిచేయడమే దీనికి కారణం.

**2 / 5**

కొత్త టెక్నాలజీ గల 1.5 టన్ ఏసీని రోజుకు 8 గంటల చొప్పున నెలకు వాడితే, సుమారు 120 నుంచి 150 యూనిట్ల విద్యుత్ ఖర్చవుతుంది. మీ ప్రాంతంలోని యూనిట్ ధరను బట్టి ఇది బిల్లులో అదనపు భారంగా మారుతుంది.

**3 / 5**

అయితే, పాత టెక్నాలజీ ఏసీలు(నాన్-ఇన్వర్టర్) వాడితే పరిస్థితి భిన్నంగా ఉంటుంది. ఇవి గంటకు 2 నుంచి 2.5 యూనిట్ల వరకు విద్యుత్తును తీసుకుంటాయి. అంటే ఇవి రోజుకు దాదాపు 20 యూనిట్లు, అంటే నెలకు 600 యూనిట్ల వరకు విద్యుత్తును వాడే అవకాశం ఉంది. ఇది కొత్త ఏసీలతో పోలిస్తే నాలుగు రెట్లు అధికం.

**4 / 5**

ఏసీ కొనేముందే దాని స్టార్ రేటింగ్, అది ఏడాదికి ఎన్ని యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తుందో తెలిపే లేబుల్‌ను గమనించాలి. తక్కువ విద్యుత్ వినియోగించే మోడళ్లను ఎంచుకోవడం ద్వారా దీర్ఘకాలంలో భారీ కరెంటు బిల్లుల నుంచి తప్పించుకోవచ్చు. సరైన నిర్వహణ, సరైన ఉష్ణోగ్రత (24-25 డిగ్రీలు) వద్ద ఏసీని వాడటం వల్ల బిల్లును మరింత తగ్గించుకోవచ్చు.

# ఇది విన్నారా.. సగం ధరకే ఎలక్ట్రిక్ స్కూటర్లు! కొనాలంటే ఇదే బెస్ట్ ఛాన్స్



ఎలక్ట్రిక్ వాహనాల అధిక ధరను తగ్గించడానికి 'బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్' (BaaS) మోడల్ వినూత్న పరిష్కారం. ఈ విధానంలో బ్యాటరీ ఖర్చును వేరుచేసి, స్కూటర్ కొనుగోలు ధరను సగానికి తగ్గిస్తుంది. వినియోగదారులు నెలకు సబ్‌స్క్రిప్షన్ చెల్లించి, తమ అవసరాలకు తగ్గట్టు ప్లాన్‌ను మార్చుకోవచ్చు. ఎలక్ట్రిక్ వాహనాల విప్లవం వేగంగా పెరుగుతున్నప్పటికీ, వాటి అధిక ధరలు సాధారణ వినియోగదారులకు ఒక పెద్ద అడ్డంకిగా నిలుస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్ (ధీఋఋ) అనే వినూత్న మోడల్ ముందుకు వచ్చింది. ఈ విధానంలో వాహనం కొనుగోలు సమయంలో బ్యాటరీ ఖర్చును వేరుచేసి, వినియోగదారులు తక్కువ ధరకు స్కూటర్‌ను సొంతం చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. బ్యాటరీ కోసం మాత్రం నెలవారీ సబ్‌స్క్రిప్షన్ చెల్లించాలి. ఈ మోడల్ వల్ల ఎలక్ట్రిక్ స్కూటర్ మొత్తం ధర దాదాపు సగానికి తగ్గిపోతుంది. ముఖ్యంగా జూఖుఎ ఖం ఎశీబ బంవ విధానం కావడంతో, వినియోగదారులు తమ అవసరానికి అనుగుణంగా ప్లాన్ మార్చుకునే సౌలభ్యం కూడా ఉంటుంది. ప్రస్తుతం భారత మార్కెట్‌లో ఈ విధానంలో అందుబాటులో ఉన్న కొన్ని ప్రముఖ స్కూటర్లు ఇలా ఉన్నాయి. మొదటగా ంఉూ ూతీఎఓవతీ ఎ1 గురించి చెప్పుకుంటే, ఇది తక్కువ ధరలో మంచి ఫీచర్లను అందించే మోడల్‌గా నిలుస్తోంది. సాధారణంగా రూ.84,500 ధరతో లభించే ఈ స్కూటర్, BaaSఆప్షన్‌తో కేవలం రూ.49,999కే అందుబాటులోకి వస్తుంది. ఒకసారి పూర్తి ఛార్జ్ చేస్తే సుమారు 86 కి.మీ రేంజ్ ఇస్తుంది. ూజుఐ హెడ్‌ల్యాంప్స్, స్మార్ట్ కనెక్టివిటీ, యాంటీ-థెఫ్ట్ అలారం, హిల్ హోల్డ్ అసిస్ట్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. Vida VX2 Go విషయానికి వస్తే హీరో మోటోకార్ప్ రూపొందించిన ఈ స్కూటర్, ధీఋఋ మోడల్‌తో కేవలం రూ.44,990 ప్రారంభ ధరకే లభిస్తుంది. ఇది రిమూవబుల్ బ్యాటరీతో రావడం ప్రత్యేకత. ఒకసారి ఛార్జ్ చేస్తే సుమారు 92 కి.మీ రేంజ్ ఇస్తుంది. 70 కి.మీ వేగం, డిజిటల్ డాష్‌బోర్డ్, రివర్స్ అసిస్ట్ వంటి ఆధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. మూడవది ంఉూ ఙూబఎవ. ఇది ఇప్పటికే భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఎలక్ట్రిక్ స్కూటర్లలో ఒకటి. BaaS స్కీమ్‌తో దీని ప్రారంభ ధర రూ.59,999కు తగ్గింది. టాప్ వేరియంట్ 212 కి.మీ వరకు రేంజ్ ఇస్తుంది. స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ, ఖీఖీ డిస్‌ప్లే, భారీ స్టోరేజ్ వంటి ఫీచర్లు దీనిని మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి. మొత్తానికి ధీఋఋ మోడల్ ఎలక్ట్రిక్ వాహనాలను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రారంభ ఖర్చు తగ్గడంతో పాటు, వినియోగదారులకు అనువైన చెల్లింపు విధానం అందించడం దీని ప్రధాన ప్రయోజనం. భవిష్యత్తులో ఈ విధానం మరింత విస్తరించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

# రూ. 50 లక్షల హోమ్ లోన్ EMIలో ఇలా చేస్తే.. చివరికి రూ. 59 లక్షలు మిగుల్చుకోవచ్చు.. ఎలానో మీరూ చూడండి



హోమ్ లోన్ ఈఎంఐ భారాన్ని తగ్గించుకోవడానికి ఈజీ మార్గం ఇదిగో. మీ జువీ×లో 10 శాతం ప్రతి నెలా ూ×ఞూలో పెట్టుబడిగా పెట్టడం ద్వారా, మీరు రుణం తీర్చే సమయానికి పెద్ద మొత్తంలో సంపదను సృష్టించవచ్చు. అదనపు డబ్బును లోన్ క్లియర్ చేయడానికి బదులుగా ూ×ఞూలో పెట్టుబడి పెట్టడం ద్వారా రిటైర్‌మెంట్ కోసం ఆర్థిక భద్రత పొందొచ్చు. సొంత ఇల్లు కొనాలనేది మధ్యతరగతి కుటుంబాల అతిపెద్ద కల. అయితే, ఈ కలను నిజం చేసుకునే క్రమంలో హోమ్ లోన్ తీసుకోవడం వల్ల ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. ఉదాహరణకు, రూ. 50 లక్షల హోమ్ లోన్ తీసుకుంటే, 9 శాతం వడ్డీతో 20 ఏళ్ల టెన్యూర్‌కు నెలకు రూ. 45,000 జువీ× చెల్లించాల్సి ఉంటుంది. అంటే 20 ఏళ్లు పూర్తయ్యేసరికి తీసుకున్న అప్పు కంటే ఎక్కువ మొత్తాన్ని(సుమారు రూ. 50-58 లక్షలు) వడ్డీ రూపంలోనే బ్యాంకుకు చెల్లిస్తాం. ఇది పిల్లల చదువులు, రిటైర్‌మెంట్ ప్రణాళికలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి బిజినెస్ నిపుణులు పలు సలహాలు ఇస్తున్నారు "10 శాతం రూల్" అనే ఒక బెస్ట్ ఆప్షన్ సూచించారు. మీరు ప్రతి నెలా చెల్లించే జువీ× మొత్తంలో 10 శాతాన్ని విడిగా ఒక సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్(ూ×ఞూ)లో పెట్టుబడి పెట్టాలి. అంటే మీ జువీ× రూ. 45,000 అయితే, మరో రూ. 4,500 మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలి. మిడ్-అండ్ స్మాల్-క్యాప్ ఫండ్లలో సగటున 14 శాతం రాబడిని ఆశించినా, 20 ఏళ్ల తర్వాత మీ వద్ద సుమారు రూ. 59 లక్షల సంపద సమకూరుతుంది. ఇది మీరు బ్యాంకుకు కట్టిన వడ్డీ మొత్తాన్ని తిరిగి పొందినట్లు అవుతుంది. చాలామంది చేసే పొరపాటు ఏమిటంటే, బోనస్ లేదా అదనపు డబ్బు వచ్చినప్పుడు గృహ రుణాన్ని ముందుగానే కట్టేయాలని చూస్తారు. కానీ బ్యాంకులు లోన్ ప్రారంభంలోనే అధిక వడ్డీని వసూలు చేస్తాయి కాబట్టి, మధ్యలో కట్టే డబ్బు వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. దానికి బదులుగా ఆ అదనపు మొత్తాన్ని ూ×ఞూలో చేర్చడం వల్ల కాలక్రమేణా రూ. 1.5 కోట్ల నుంచి రూ. 2 కోట్ల వరకు సంపదను సృష్టించవచ్చు. ఈ విధానం గృహ రుణానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఈ పెట్టుబడి కేవలం సంపద సృష్టి మాత్రమే కాదు, కుటుంబానికి ఆర్థిక భరోసాను కూడా ఇస్తుంది. ఒకవేళ మీరు త్వరగా రిటైర్ కావాలనుకున్నా లేదా ఊహించని పరిస్థితులు ఎదురైనా ఈ నిధి అండగా ఉంటుంది. ఈ విధంగా కూడబెట్టిన రూ. 1 కోటి నిధిని 'సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్'(SWP) ద్వారా నెలకు రూ. 50,000 ఆదాయం వచ్చేలా మార్చుకోవచ్చు. సొంత ఇల్లు ఉండి, నెలకు రూ. 50,000 రాబడి ఉంటే రిటైర్మెంట్ జీవితం ప్రశాంతంగా గడుస్తుంది. కాబట్టి, అప్పును తీర్చడమే లక్ష్యంగా పెట్టుకోకుండా, 10 శాతం నియమంతో భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవడమే సరైన ఆర్థిక సూత్రమని నిపుణులు అంటున్నారు.

## »KKR తప్పు చేసింది- అందుకు సిగ్గుపడాల్సిన పనిలేదు‘

## రూ.25 కోట్ల ప్లేయర్ విషయంలో సెహ్వాగ్ సంచలన వ్యాఖ్యలు

**విజయాలు లేక సతమతమవుతున్న కోల్ కతాపై సెహ్వాగ్ స్పందన - తప్పు ఒప్పుకోవడానికి సిగ్గుపడాల్సిన అవసరం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు!**



2026 ఐపీఎల్ లో భారీ అంచనాలతో అడుగు పెట్టిన కోల్ కతా నైట్ రైడర్స్ ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు. ఇప్పటిదాకా అతడి నుంచి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ రాలేదు. అటు బ్యాటుతోపాటు బంతితోనూ ఫెయిల్ అవుతున్నాడు. దీనిపై భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ స్పందించాడు. గ్రీన్ ను కొనుగోలు చేసే విషయంలో కేకేఆర్ ఫ్రాంచైజీ తప్పు చేసిందని అభిప్రాయపడ్డాడు. చేసిన తప్పును ఒప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన అవసరం లేదని కేకేఆర్ ను ఉద్దేశిస్తూ అన్నాడు. తాజాగా చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో కేకేఆర్ ఓడిపోయిన అనంతరం క్రిక్ బజ్ తో మాట్లాడుతూ సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు.

ఐదు మ్యాచ్ లలో కేవలం 56 పరుగులు

ఈ మ్యాచ్ లో సీఎస్కే నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్ 7 వికెట్ల నష్టానికి 160 పరుగులకే పరిమితమై 32 రన్స్ తేడాతో ఓడింది. ఈ మ్యాచ్ లో గ్రీన్ డకౌట్ అయ్యాడు. ఇప్పటిదాకా ఈ సీజన్ లో ఐదు మ్యాచ్ లు ఆడిన గ్రీన్ చేసింది కేవలం 56 పరుగులే కావడం గమనార్హం. బౌలింగ్ లోనూ ప్రభావం చూపించలేదు. ఒకే వికెట్ తీశాడు. దీంతో కామెరూన్ గ్రీన్‌ని అంత డబ్బు పెట్టి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కాగా, గతేడాది జరిగిన మినీవేలంలో గ్రీన్‌ను కేకేఆర్ రూ.25.20 కోట్లకు కొనుగోలు చేసింది.

అంత డబ్బు ఖర్చుపెట్టి బెంచ్‌కే !

“కేకేఆర్ వద్ద చాలా డబ్బు ఉండడంతో కామెరూన్ గ్రీన్ లాంటి ఆటగాడిపై రూ. 25-27 కోట్లు వెచ్చించింది. కానీ అతడు జట్టుకు భారంగా మారాడు. అతడి మ్యాచ్ లో ఆడిస్తే, పరుగులు చేయడం లేదు. ఒకవేళ అతన్ని జట్టులోకి తీసుకోకపోతే, అంత డబ్బు ఖర్చుపెట్టి బెంచ్‌కే ఎందుకు పరిమితం చేశారని ఫ్యాన్స్ ప్రశ్నిస్తారు. అందుకే గ్రీన్ విషయంలో కేకేఆర్ తప్పు చేసింది. గ్రీన్ ను ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి కొనుగోలు చేశామని ఒప్పుకోవాలి. అందుకు సిగ్గుపడాల్సిన పనిలేదు. ఇప్పటికైనా అతన్ని జట్టు నుంచి తొలగించి, వేరొకరికి అవకాశం కల్పించండి. అతని బ్యాటింగ్, బౌలింగ్ రెండింటి వల్ల టీమ్ కు ఎలాంటి ఉపయోగం లేదు“ అని సెహ్వాగ్ అన్నాడు.

అతని స్థానంలో టిమ్ సీఫెర్ట్

గ్రీన్ స్థానంలో టిమ్ సీఫెర్ట్ ను ఎంపిక చేయాలని సెహ్వాగ్ అన్నాడు. “గ్రీన్ ను బెంచ్ పై కూర్చోబెట్టి, అతని స్థానంలో టిమ్ సీఫెర్ట్‌ను ఆడించాలని నేను కోరుతున్నా. ఇటీవల, అతను న్యూజిలాండ్ తరపున ఎలా ఆడాడో అందరం చూశాం. ఆ జట్టు ఓపెనర్లు (ఫిన్ అలెన్, సీఫెర్ట్) దూకుడుగా ఆడారు. అందుకే వారిద్దరితోనే (అలెన్, సీఫెర్ట్) ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేయించండి. ఆ తర్వాత అజింక్య రహానెను మూడో స్థానంలో, పావెల్‌ను నాలుగో ప్లేస్ లో ఆడించండి. రాఘువంశీని మ్యాచ్ లో చివరి స్థానంలో పంపించండి. ఒకవేళ రహానె ఔటైతే, రాఘువంశీని క్రీజులోకి దింపండి. ఇంకెవరైనా ఔటయితే, అప్పుడు పావెల్ లేదా రింకు ఆడించండి“ అంటూ కేకేఆర్ కు సెహ్వాగ్ సూచనలు చేశారు.

స్వేచ్ఛగా ఆడండి

అయితే ఈ సీజన్ లో కేకేఆర్ ఓటమి అంచుల్లో ఉండగా రన్ రేట్ కోసం నెమ్మదిగా ఆడుతోంది. ఈ స్ట్రాటజీపైనా సెహ్వాగ్ మాట్లాడాడు. మ్యాచ్ లో ఓడిపోయినా ఫర్వాలేదని కానీ స్వేచ్ఛగా ఆడండి అంటూ కేకేఆర్ ఆటగాళ్లను ఉద్దేశించి అన్నాడు. “మీరు నిజంగా పాయింట్లు సంపాదిస్తున్నప్పుడు మాత్రమే నెట్ రన్ రేట్ పరిగణనలోకి వస్తుంది. పాయింట్లు లేకుండా, నెట్ రన్ రేట్ వల్ల ఉపయోగం ఏమిటి ? ఒకవేళ మీ ఖాతాలో పాయింట్లు ఉండి, ఇతర జట్లతో పోటీ పడుతున్నప్పుడు మాత్రమే నెట్ రన్ రేట్ ముఖ్యం. అందుకే నెట్ రన్ రేట్‌పై దృష్టి పెట్టకుంటా స్వేచ్ఛగా ఆడండి. ఓడిపోయినా ఫర్వాలేదు. కనీసం మీరు ప్రయత్నిస్తే పట్టుదల ఉంటుంది“ అని పేర్కొన్నాడు.

## కోల్‌కతాతో చెన్నై ఫైట్

## ధోనీ వచ్చేస్తున్నాడా లేటెస్ట్ రిపోర్ట్ ఏం చెబుతోంది?

**నేడు చేపాక్ వేదికగా కేకేఆర్ వర్సెస్ సీఎస్కే మధ్య రసవత్తర పోరు- మొదటి నాలుగు మ్యాచ్‌లకు దూరమైన ఎంఎస్ ధోనీ నేడు బరిలోకి దిగుతాడా?- పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న చెన్నై, కోల్‌కతా జట్లు.**




ఐపీఎల్ 2026 సీజన్‌లో నేడు అభిమానులందరి కళ్లు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంపైనే ఉన్నాయి. పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న రెండు జట్లు అంటే చెన్నై సూపర్ కింగ్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) నేడు అమీతుమీ తేల్చుకోనున్నాయి. అయితే ఈ మ్యాచ్ ఫలితం కంటే ఎక్కువగా క్రికెట్ అభిమానులను వేధిస్తున్న ప్రశ్న ఒక్కటే. ఎంఎస్ ధోనీ నేడు బరిలోకి దిగుతాడా లేదా సీజన్ ఆరంభం కావడానికి ముందే పిక్క కండరాల గాయం కారణంగా ధోనీ రెండు వారాల పాటు ఆటకు దూరమవుతారని యాజమాన్యం ప్రకటించింది. దీంతో మొదటి నాలుగు మ్యాచ్‌లకు ధోనీ దూరం కావాల్సి వచ్చింది. ఇప్పుడు ఏప్రిల్ 14న జరిగే ఈ కీలక పోరులో ధోనీ తన ప్రతాపం చూపిస్తాడో లేదో అనే ఉత్కంఠ నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళితే.

నేడు బరిలోకి ధోనీ రిపోర్ట్స్ ఏం చెబుతున్నాయి

గత కొన్ని రోజులుగా ధోనీ తన గాయం నుంచి కోలుకోవడానికి చెన్నైలోనే ఉండి చికిత్స తీసుకుంటున్నారు. జట్టుతో కలిసి దూరపు ప్రయాణాలు చేయకుండా ఫిట్‌నెస్‌పైనే దృష్టి పెట్టారు. సోమవారం సాయంత్రం చేపాక్ మైదానంలో ధోనీ నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తూ కనిపించడంతో అతని రీఎంట్రీపై ఆశలు చిగురించాయి. అయితే రిపోర్ట్ ప్రకారం ధోనీ నెట్స్‌లో స్వల్పంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసినా, నేడు ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉండటం అనుమానంగానే ఉంది. బ్యాటింగ్ కోచ్ మైకేల్ హస్సీ వేసిన త్రోడౌన్లను ధోనీ ఎదుర్కొన్నారు తప్ప, పూర్తి స్థాయిలో ప్రాక్టీస్ చేయలేదని తెలుస్తోంది.

గాయం ఇంకా తగ్గలేదా

ప్రాక్టీస్ సెషన్‌లో ధోనీ బ్యాట్ పట్టుకున్నా, వికెట్ కీపింగ్ గ్లోవ్స్ మాత్రం ధరించలేదు. సాధారణంగా కీపింగ్ చేయడం అనేది కండరాలపై ఎక్కువ ఒత్తిడి చూపిస్తుంది కాబట్టి, ఆయన ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదని సమాచారం. కేవలం బ్యాటింగ్ ప్రాక్టీస్‌కే పరిమితం అవ్వడం చూస్తుంటే, నేటి మ్యాచ్‌లో కీపర్‌గా కనిపించే అవకాశం తక్కువగానే కనిపిస్తోంది. ధోనీ లేకపోవడంతో వికెట్ల వెనుక ఒక వరల్డ్ క్లాస్ కీపర్ లోటును చెన్నై జట్టు స్పష్టంగా ఎదుర్కొంటోంది. సరైన టీమ్ కాంబినేషన్ కోసం ఇబ్బంది పడుతున్న సీఎస్‌కేకు ధోనీ ఫిట్‌నెస్ ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారింది.

ఇంపాక్ట్ ప్లేయర్‌గా ధోనీ ఎంట్రీ మెక్లెనగన్ సలహా

ధోనీ పూర్తి స్థాయిలో ఫీల్డింగ్ చేయలేకపోతే ఇంపాక్ట్ ప్లేయర్‌గా వాడాలని మాజీలు సూచిస్తున్నారు. న్యూజిలాండ్ మాజీ పేసర్ మిచెల్ మెక్లెనగన్ మాట్లాడుతూ.. ధోనీ ఫిట్‌గా ఉంటే సీఎస్‌కే ఆయనను ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దించాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఛేజింగ్ సమయంలో ధోనీ నుంచి మెరుపు ఇన్నింగ్స్ కావాలని జట్టు భావిస్తే, ఇంపాక్ట్ సబ్‌గా వాడటం వల్ల బ్యాటింగ్ బలాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఫీల్డింగ్ చేయాల్సిన అవసరం లేకుండా కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే ధోనీని పరిమితం చేస్తే గాయం తిరగబెట్టే అవకాశం కూడా తక్కువగా ఉంటుంది.

పాయింట్ల పట్టికలో అట్టడుగున రెండు జట్లు

చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించి తొమ్మిదో స్థానంలో ఉంది. అటు కోల్‌కతా నైట్ రైడర్స్ పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ఈ సీజన్‌లో కేకేఆర్ ఇంకా ఒక్క విజయం కూడా నమోదు చేయలేదు. పంజాబ్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో ఒక పాయింట్ దక్కింది. రెండు జట్లకు నేటి విజయం అత్యంత కీలకం. చెన్నై తన హోమ్ గ్రౌండ్‌లో జరిగే మ్యాచ్ కావడంతో ఎలాగైనా గెలిచి పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లాలని చూస్తోంది. ధోనీ వంటి దిగ్గజం జట్టులో ఉంటే ఆ ఆత్మవిశ్వాసమే వేరుగా ఉంటుంది. మరి నేడు చేపాక్‌లో ‘ధోనీ.. ధోనీ..‘ అనే కేకలు వినిపిస్తాయో లేదో

## ముంబై ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. రోహిత్ శర్మ గాయంపై వీడిన ఉత్కంఠ

**ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ గాయంపై గుడ్ న్యూస్ అందింది. స్కానింగ్ రిపోర్ట్‌లో ఎలాంటి తీవ్రమైన గాయం లేదని వెల్లడి అయింది. దీంతో ముంబై ఇండియన్స్ మేనేజ్మెంట్‌కు కాస్త ఊరట కలిగింది. పంజాబ్‌తో మ్యాచ్‌లో రోహిత్ ఆడే అవకాశం ఉంది.**



ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస ఓటములతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ అభిమానులకు ఊరటనిచ్చే వార్త అందింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ గాయంపై తాజా అప్‌డేట్ వచ్చేసింది. మైదానంలో రోహిత్ పడుతున్న ఇబ్బంది చూసి అతను ఈ సీజన్ మొత్తానికి దూరమవుతాడేమో అని భయపడిన ఫ్యాన్స్‌కు మెడికల్ రిపోర్ట్స్ భారీ ఊరటనిచ్చాయి. ఆర్‌సీబీతో జరిగిన 241 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ 13 బంతుల్లో 19 పరుగులు చేసి మంచి టచ్‌లో కనిపించాడు. అయితే అకస్మాత్తుగా కండరాలు పట్టేయడంతో నొప్పిని భరించలేక రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. రోహిత్ అవుట్ కావడం ముంబై బ్యాటింగ్‌పై తీవ్ర ప్రభావం చూపింది, ఆ మ్యాచ్‌లో జట్టు 222 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది. మ్యాచ్ ముగిసిన వెంటనే రోహిత్‌కు స్కానింగ్ నిర్వహించగా, కండరాల్లో ఎలాంటి చీలిక లేదని వైద్యులు తేల్చారు. ఇది ముంబై మేనేజ్‌మెంట్‌కు పెద్ద ఊరట. గురువారం పంజాబ్ కింగ్స్‌తో జరగబోయే కీలక మ్యాచ్‌లో రోహిత్ బరిలోకి దిగుతాడా లేదా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. గాయం తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ, రిస్క్ తీసుకోవాలా లేక ఒక మ్యాచ్ విశ్రాంతి ఇవ్వాలా అని మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది. ఒకవేళ రోహిత్ పూర్తి స్థాయిలో ఫీల్డింగ్ చేయలేకపోతే, కనీసం బ్యాటింగ్‌లోనైనా ఇంపాక్ట్ ప్లేయర్ గా వాడుకోవాలని ముంబై భావిస్తోంది. ఇవాళ సాయంత్రం జరిగే ప్రాక్టీస్ సెషన్‌లో అతని ఫిట్‌నెస్‌ను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారు. ముంబై ఇండియన్స్ పరిస్థితి ఈ సీజన్‌లో అగమ్యగోచరంగా ఉంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో కేవలం ఒకే ఒక్క విజయం సాధించింది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ గెలవాల్సిందే. ఈ సమయంలో ఒక ఫ్రాంచైజీ తరపున 6 వేల పరుగులు పూర్తి చేసిన ఏకైక బ్యాటర్‌గా రికార్డు సృష్టించిన రోహిత్ జట్టులో ఉండటం అత్యంత అవసరం. కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా జట్టు నైతిక స్థైర్యం పెంచడానికి కూడా రోహిత్ కీలక పాత్ర పోషించాల్సి ఉంది. మరోవైపు ముంబై బౌలింగ్ విభాగం ఘోరంగా విఫలమవుతోంది. జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ వంటి స్టార్ పేసర్లు ధారాళంగా పరుగులు ఇస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. బ్యాటింగ్ లో రోహిత్, సూర్యకుమార్ యాదవ్ వంటి వారు రాణిస్తున్నా, బౌలర్ల వైఫల్యం జట్టు కొంప ముంచుతోంది. పంజాబ్ తో మ్యాచ్ లోనైనా బౌలర్లు పుంజుకుని, రోహిత్ తన బ్యాట్ తో మ్యాజిక్ చేస్తేనే ముంబై గట్టెక్కుతుంది.

## రూ.500 కోసం కోచ్‌కే అబద్ధం చెప్పిన సాకిబ్ హుస్సేన్.. SRH స్టార్ బౌలర్ వెనుక ఉన్న విషాద గాథ

**సాకిబ్ హుస్సేన్ కోచ్ సౌరభ్ కుమార్ (రాబిన్ సర్) ఒక ఇంటర్వ్యూలో సాకిబ్ పడిన కష్టాలను పంచుకున్నారు. బిహార్ క్రికెట్ లీగ్ ప్రారంభమైన సమయంలో, ఒక మంచి బౌలర్ కావాలని కోచ్ అశోక్ కుమార్ అడిగితే.. రాబిన్ సర్ ఏకంగా జిల్లా స్థాయి కూడా ఆడని సాకిబ్ పేరును సూచించారు.**



ఐపీఎల్ 2026 సీజన్‌లో సంచలన బౌలింగ్‌తో దూసుకుపోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూ=ఎ) యువ పేసర్ సాకిబ్ హుస్సేన్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తన అరంగేట్రం మ్యాచ్‌లోనే 4 వికెట్లు పడగొట్టి తన సత్తా ఏంటో ప్రపంచానికి చాటాడు. అయితే, ఈ స్థాయికి చేరుకోవడానికి సాకిబ్ పడిన కష్టాలు, చేసిన పోరాటం కన్నీళ్లు తెప్పిస్తాయి. ముఖ్యంగా కేవలం 500 రూపాయల కోసం అతను తన కోచ్‌తోనే అబద్ధం చెప్పిన ఉదంతం ఇప్పుడు వైరల్ అవుతోంది. సాకిబ్ హుస్సేన్ కోచ్ సౌరభ్ కుమార్ (రాబిన్ సర్) ఒక ఇంటర్వ్యూలో సాకిబ్ పడిన కష్టాలను పంచుకున్నారు. బిహార్ క్రికెట్ లీగ్ (దీజూ) ప్రారంభమైన సమయంలో, ఒక మంచి బౌలర్ కావాలని కోచ్ అశోక్ కుమార్ అడిగితే.. రాబిన్ సర్ ఏకంగా జిల్లా స్థాయి కూడా ఆడని సాకిబ్ పేరును సూచించారు. “సాకిబ్ మీద నాకు నమ్మకం ఉంది, అతను విఫలమైతే నేను గ్రౌండ్‌లో అడుగు పెట్టను” అని రాబిన్ సవాల్ చేశారు. కానీ సాకిబ్‌కు ఫోన్ చేసి రమ్మంటే, “నేను రాలేను సర్, మా అక్కను తీసుకురావడానికి వెళ్లాలి” అని అబద్ధం చెప్పాడు. అసలు విషయం ఏంటంటే, పక్క ఊర్లో టెన్నిస్ బాల్ మ్యాచ్ ఆడితే అతనికి 500 రూపాయలు వస్తాయి. ఆ డబ్బుల కోసమే ఐపీఎల్ వంటి పెద్ద అవకాశానికి దారి చూపే లీగ్‌ను వదులుకోబోయాడు. సాకిబ్ పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదంటే.. గోపాల్‌గంజ్ నుంచి పాట్నాకు వెళ్లడానికి కూడా అతని దగ్గర డబ్బులు లేవు. అతని స్నేహితుడు ప్రిన్స్ బైక్ మీద పాట్నాలో దించి వెళ్లాడు. స్టేడియం వరకు వెళ్లడానికి రాబిన్ సర్ డబ్బులు ఇచ్చారు. కనీసం బౌలింగ్ చేయడానికి సరైన షూలు కూడా అతని దగ్గర లేవు. టీమ్‌లోని శబ్బీర్ అనే ఆటగాడి షూలను అద్దెకు తీసుకుని ఆడాడు. ఆ తర్వాత రాబిన్ సర్ ఒక స్పోర్ట్స్ షాపులో షూలు కొనిపించారు. బిసిఎల్‌లో సాకిబ్ వేగం చూసి కోచ్ అశోక్ కుమార్ ఆశ్చర్యపోయి, ఎక్కడి నుంచి తెచ్చావు ఈ వజ్రాన్ని? అని రాబిన్ సర్‌కు ఫోన్ చేసి మెచ్చుకున్నారు. తన తల్లి నగలు అమ్మి మరీ సాకిబ్ క్రికెట్ కలను ప్రోత్సహించిన కథ ఇప్పటికే ఫ్యాన్స్‌కు తెలుసు. ఇప్పుడు ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ వంటి దిగ్గజ జట్టుపై 4 వికెట్లు తీసి సన్‌రైజర్స్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. కనీసం 500 రూపాయల కోసం ఇబ్బంది పడిన ఒక కుర్రాడు, ఈరోజు కోట్ల మంది అభిమానుల మనసు గెలుచుకోవడం నిజంగా స్ఫూర్తిదాయకం. భవిష్యత్తులో భారత జట్టుకు కూడా సాకిబ్ ఒక కీలక బౌలర్‌గా మారుతాడని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఐపీఎల్ లో అరుదైన రికార్డుకు మరో రెండు అడుగుల దూరంలో కోహ్లీ.. ఈ రోజు బ్రేక్ అయ్యేనా ?



**ఐపీఎల్ 2026లో విరాట్ కోహ్లీ అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. నేడు తో జరిగే మ్యాచ్‌లో 2 సిక్సర్లు కొడితే 300 సిక్సర్ల క్లబ్‌లో చేరుతాడు. ఐపీఎల్ చరిత్రలో 300 సిక్సర్లు పూర్తి చేసిన మూడో బ్యాటర్‌గా రికార్డు సృష్టిస్తాడు.**

ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. ఈ క్రమంలోనే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ ఒక అరుదైన మైలురాయికి చేరువలో ఉన్నాడు. నేడు (ఏప్రిల్ 15) బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ (ూూ+)తో జరగనున్న 23వ మ్యాచ్ కోహ్లీకి అత్యంత కీలకం కానుంది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ కేవలం రెండు సిక్సర్లు బాదితే, ఐపీఎల్ చరిత్రలో 300 సిక్సర్లు పూర్తి చేసిన మూడో బ్యాటర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ఇప్పటివరకు ఈ ఘనత కేవలం యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మలకు మాత్రమే సాధ్యమైంది. విరాట్ కోహ్లీ ప్రస్తుతం తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్ రికార్డుల ప్రకారం.. అతను ఇప్పటివరకు 271 మ్యాచ్‌ల్లో 263 ఇన్నింగ్స్‌లు ఆడి మొత్తం 298 సిక్సర్లు నమోదు చేశాడు. క్రిస్ గెయిల్ 141 ఇన్నింగ్స్‌లలోనే 357 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉండగా, రోహిత్ శర్మ 271 ఇన్నింగ్స్‌లలో 310 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు కోహ్లీ తన 264వ ఇన్నింగ్స్‌లోనే 300 మార్కును తాకే అవకాశం ఉంది. ఒకవేళ నేటి మ్యాచ్‌లో విరాట్ రెండు సిక్సర్లు కొడితే, ఈ ఫీట్ సాధించిన తొలి భారతీయ ఆటగాడిగా రోహిత్ పక్కన నిలుస్తాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం విరాట్ కోహ్లీకి అచ్చొచ్చిన మైదానం. ఇక్కడి బౌండరీలు చిన్నవిగా ఉండటం, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించడంతో కోహ్లీ సిక్సర్ల వేట సులభం కావచ్చు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆర్సీబీ తన స్థానాన్ని మెరుగుపరుచుకోవాలని చూస్తుంటే, కోహ్లీ వ్యక్తిగత రికార్డులు కూడా జట్టుకు అదనపు బలాన్ని ఇస్తున్నాయి. విరాట్ కోహ్లీ ప్రస్తుత సీజన్‌లో సగటున 59.67తో పరుగులు చేస్తున్నాడు, ఇది అతనిపై ఉన్న అంచనాలను రెట్టింపు చేస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే ఈ పోరులో మొహమ్మద్ షమీ, మయాంక్ యాదవ్ వంటి బౌలర్లను కోహ్లీ ఎలా ఎదుర్కొంటాడనేది ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ఇప్పటికే రికార్డు సృష్టించిన కోహ్లీ, ఇప్పుడు సిక్సర్ల విషయంలో కూడా తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని చూస్తున్నాడు. రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానున్న ఈ మ్యాచ్ కోసం కోట్లాది మంది క్రికెట్ అభిమానులు కింగ్ కోహ్లీ సిక్సర్ల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com